తెలంగాణ రాష్ట్ర విద్యామండలి

ఇంటర్మీడియట్

ప్రథమ సంవత్సరం

# రాజనీతిశాస్త్రం

# (CIVICS)



## ప్రాథమిక అభ్యసన దీపిక

## (Basic Learning Material)

విద్యా సంవత్సరం: 2021-2022

తెలంగాణ రాష్ట్ర విద్యామండలి

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం

# రాజనీతిశాస్త్రం

## (CIVICS)

(తెలుగు మీడియం)

## ప్రాథమిక అభ్యసన దీపిక

## (BASIC LEARNING MATERIAL)

విద్యా సంవత్సరం

**2021-2022**

# Coordinating Committee

**Sri Syed Omer Jaleel,** IAS
Commissioner, Intermediate Education &
Secretary, Telangana State Board of Intermediate Education
Hyderabad

**Dr. Md. Abdul Khaliq**
Controller of Examinations
Telangana State Board of Intermediate Education

## Educational Research and Training Wing

**Ramana Rao Vudithyala**
Reader

**Mahendar Kumar Taduri**
Assistant Professor

**Vasundhara Devi Kanjarla**
Assistant Professor

## Learning Material Contributors

**Dr. G. Prabhakar Reddy**
JL in Political Science, KVR Jr. College,
Vanasthalipuram, R. R. Dist.

**Chandraiah Chilakapati**
JL in Political Science, Govt. Jr. College,
Yacharam, R.R. Dist.

**M. Vijaya Lakshmi**
JL in Political Science, Govt. Jr. College,
B.H.E.L, R.R. Dist.

**K. Venkanna**
JL in Political Science, Govt. Jr. College,
Rayadurgam, R. R. Dist.

# ప్రవేశిక

సమస్త ప్రపంచాన్ని అతలాకుతలం చేస్తూ ఉన్న కరోనా మహమ్మారి మన జీవితంలోని ప్రతి రంగాన్ని ప్రభావితం చేసింది. విద్యారంగం కూడా దానికి అతీతమేమీ కాదు. భౌతికంగా తరగతులను పూర్తిగా నిర్వహించడానికి వీలుకాని పరిస్థితుల్లో, తెలంగాణా ప్రభుత్వ ఇంటర్మీడియట్ విద్యాశాఖ దూరదర్శన్ పాఠాల ద్వారా విద్యను మారుమూల ప్రాంతాలకు సైతం అందించింది. కరోనా మహమ్మారి వల్ల తలెత్తిన ఈ సంక్షోభ పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యాశాఖ బోధనకూ మరియు రాబోయే 2021 పరీక్షలకూ కేవలం 70% సిలబస్ ను మాత్రమే పరిగణనలోకి తీసుకోవడం ద్వారా విద్యార్థులపై పాఠ్యప్రణాళికా భారాన్ని తగ్గించింది. విద్యార్థుల సౌకర్యార్థం వార్షిక పరీక్షల ప్రశ్నాపత్రాలలో గణనీయంగా ఛాయిస్‌ను పెంచింది.

విద్యార్థులు పరీక్షల భయాన్ని, ఒత్తిడిని తట్టుకుని ఇంత తక్కువ సమయంలో వార్షిక పరీక్షలకు విజయవంతంగా ఎదుర్కోవడానికి తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా శాఖ "ప్రాథమిక అభ్యసన దీపిక" (Basic Learning Material) ను రూపొందించింది. ఇది విద్యార్థులు పరీక్షలను ధైర్యంగా ఎదుర్కొనే ఒక కరదీపికగా పనిచేస్తుంది. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే ఈ అభ్యసన దీపిక సమగ్రమైనది కాదు. అదెంత మాత్రమూ పాఠ్య పుస్తకానికి ప్రత్యామ్నాయం కాదు. నిజం చెప్పాలంటే ఇది విద్యార్థులు తమ వార్షిక పరీక్షలలో రాయాల్సిన సమాధానాలలోని అత్యావశ్యకమైన సోపానాలను అందించి వాటి ఆధారంగా తమ తమ సమాధానాలను మరింత మెరుగ్గా మార్చుకోవడానికి తోడ్పడుతుంది. మీరు మీ పాఠ్య పుస్తకాలను క్షుణ్ణంగా చదివిన తర్వాత ఈ అభ్యసన దీపికను చదివితే అప్పుడది పాఠ్య పుస్తకాల నుండి, ఉపాధ్యాయుల నుండి మీరు నేర్చుకున్న భావనలను, విషయాలను బలోపేతం చేయడంలో తోడ్పడుతుంది. అతి తక్కువ వ్యవధిలో ఈ అభ్యసన దీపికను మీ ముందుంచడంలో అహర్నిశలూ శ్రమించిన ERTW బృందాన్ని, విషయ నిపుణుల బృందాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

ఈ అభ్యసన దీపికను మరింత సుసంపన్నం చేయడంలోనూ, ఏ అంశంలోనైనా ఒక్క లోపం కూడా లేకుండా ఈ దీపికను తీర్చిదిద్దడంలోను విద్యావ్యవస్థతో ముడిపడివున్న అందరి నుండీ సూచనలను, సలహాలను కోరుకొంటున్నాను.

ఈ అభ్యసన దీపికల్ని మన వెబ్‌సైట్ www.tsbie.cgg.gov.in ద్వారా పొందవచ్చు.


**కమీషనర్ & సెక్రెటరీ**

ఇంటర్మీడియట్ విద్యాశాఖ, తెలంగాణ

# CONTENTS


| | | |
|---|---|---|
| అధ్యాయం - 1 | **రాజనీతి శాస్త్రం** | **1** |
| అధ్యాయం - 2 | **రాజ్యం** | **4** |
| అధ్యాయం - 3 | **--** | **--** |
| అధ్యాయం - 4 | **రాజనీతి భావనలు** | **9** |
| అధ్యాయం - 5 | **రాజనీతి భావజాలాలు** | **13** |
| అధ్యాయం - 6 | **హక్కులు - విధులు** | **16** |
| అధ్యాయం - 7 | **--** | **--** |
| అధ్యాయం - 8 | **ప్రజాస్వామ్యం** | **21** |
| అధ్యాయం - 9 | **లౌకికవాదం** | **25** |
| అధ్యాయం - 10 | **రాజ్యాంగం** | **27** |
| అధ్యాయం - 11 | **ప్రభుత్వాంగాలు** | **29** |

యూనిట్ **1**

# రాజనీతి శాస్త్రం

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. రాజనీతి శాస్త్ర నిర్వచనం**

జ. రాజనీతి శాస్త్రం రాజ్యంతో ప్రారంభమై రాజ్యాంతోనే అంతరిస్తుందని గార్నర్ నిర్వచించారు.

రాజ్య మూలాధారాలను, ప్రభుత్వ సూత్రాలను తెలిపే సామాజిక శాస్త్రమే రాజనీతిశాస్త్రంగా పాల్ జానెట్ నిర్వచించినారు.

**2. ప్రవర్తనావాదం**

జ. రాజనీతి శాస్త్ర అధ్యయన పద్ధతులలో ఒకటి ప్రవర్తనావాదం. రాజకీయ వ్యవస్థపై పౌరుల యొక్క వైఖరి మరియు వారి ప్రవర్తనను ఆధారం చేసుకొని రాజనీతిశాస్త్రాన్ని అధ్యయనం చేసే పద్ధతినే ప్రవర్తనా పద్ధతిగా పేర్కొంటారు. డేవిడ్ ఈస్టన్, గాబ్రియల్ ఆల్మండ్, చార్లెస్ మెరియం ఈ పద్ధతిని ప్రచారం చేసిన ప్రముఖులు.

**3. ఉత్తర-ప్రవర్తనావాదం**

జ. రాజనీతి శాస్త్ర అధ్యయన పద్ధతులలో ప్రవర్తనావాదం తదనంతరం ఉత్తర-ప్రవర్తనా పద్ధతి ఆవిర్భవించింది. ఉత్తర-ప్రవర్తనావాదం ప్రధానంగా రాజనీతిశాస్త్ర అధ్యయనంలో శాస్త్రీయతతోపాటు విలువలకు ప్రాధాన్యత ఇచ్చింది. రాజ్య కార్యకలాపాలు, ప్రభుత్వ విధులను విశ్లేషణ విలువల దృక్పథంతో చూడాలని భావించింది.

**4. రాజనీతిశాస్త్ర పితామహుడు**

జ. రాజనీతిశాస్త్ర అధ్యయనం గ్రీకులలో ప్రారంభమైనది. రాజకీయాలను శాస్త్రీయంగా అధ్యయనం చేయడంలో బలమైన పునాదులు వేసిన గ్రీకు తత్త్వవేత్త అరిస్టాటిల్‌ను రాజనీతిశాస్త్ర పితామహుడిగా పేర్కొంటారు. అరిస్టాటిల్ రచించిన ప్రసిద్ధ గ్రంథం 'పాలిటిక్స్'.

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. రాజనీతి శాస్త్ర పరిణామక్రమాన్ని వివరించండి.**

జ. రాజనీతి శాస్త్ర అధ్యయనం గ్రీకులతో ప్రారంభమైనది. సోక్రటీస్, ప్లాటో, అరిస్టాటిల్ వంటి గ్రీకు తాత్త్వికులు రాజనీతిశాస్త్రాన్ని శాస్త్రీయంగా అధ్యయనం చేయడంలో కీలకపాత్ర పోషించినారు. 158 ప్రభుత్వాలను తులనాత్మకంగా, హేతుబద్ధంగా అధ్యయనం చేసి ప్రాచీన కాలంలో మొదటిసారిగా ప్రభుత్వాలను శాస్త్రీయంగా

TSBIE

వర్గీకరణ చేసినందున అరిస్టాటిల్‌ను రాజనీతిశాస్త్ర పితామహుడిగా పేర్కొంటాము. రాజకీయాలను గ్రీకులు ఒక సమగ్రమైన భావనగా చూశారు.

సామాజిక పరిణామక్రమంలో వచ్చిన మార్పు కారణంగా రాజనీతిశాస్త్రం రాజ్య-ప్రభుత్వం వంటి సంస్థలను వివరించడంతోపాటు రాజ్య విధులు, ప్రభుత్వ నిర్మాణం మరియు విధులను గూర్చి అధ్యయనం చేస్తున్నది.

మొదటి ప్రపంచ యుద్ధానంతరం రాజనీతిశాస్త్ర అధ్యయనంలో వచ్చిన విప్లవాత్మకమైన మార్పు ప్రవర్తనావాదం. వ్యక్తుల ప్రవర్తనను అధ్యయనం చేయడంతోపాటు రాజకీయ వ్యవస్థ, ప్రభుత్వాల యెడల వారి వైఖరులను శాస్త్రీయంగా అధ్యయనం చేయడం జరుగుతున్నది. ప్రభుత్వాల విధానాలను, వాటి అమలును రాజనీతిశాస్త్రం అధ్యయనంలో భాగమైంది.

ప్రవర్తనావాదంలో మరొక ముఖ్యమైన మార్పు ఉత్తర ప్రవర్తనావాదం. అనగా ప్రవర్తనావాదం రాజనీతిశాస్త్ర అధ్యయనంలో శాస్త్రీయతకు ప్రాముఖ్యం ఇవ్వగా ఉత్తర ప్రవర్తనావాదం శాస్త్రీయత మరియు విలువలకు ప్రాధాన్యం ఇవ్వడం జరిగింది. ఈ పరిణామాలన్నీ రాజనీతి శాస్త్రం యొక్క అధ్యయన పరిధి మరింతగా విస్తృతమైనది.

## వ్యాసరూప సమాధాన ప్రశ్నలు (10 మార్కులు)

**1. రాజనీతి శాస్త్రాన్ని నిర్వచించి, దాని పరిధిని వివరించండి.**

జ. సామాజిక శాస్త్రాలలో రాజనీతి శాస్త్రాన్ని అరిస్టాటిల్ "మాస్టర్ సైన్స్"గా అభివర్ణించారు. మానవుడి యొక్క క్రమబద్ధమైన జీవనం కోసం, ఉన్నత జీవితం కోసం ఏర్పాటు చేసుకున్న రాజ్యం, ప్రభుత్వం, సమాజం మరియు వివిధ సంస్థలు వాటి మధ్యగల సంబంధాలను గూర్చి అధ్యయనం చేసే శాస్త్రం రాజనీతిశాస్త్రం. ప్రభుత్వాలు అవి రూపొందించే చట్టాలు, విధానాలు మరియు రాజకీయాలను గూర్చి శాస్త్రీయంగా అధ్యయనం చేసేది రాజనీతి శాస్త్రం.

**అర్థ వివరణ**

రాజకీయాలు (politics) అనే పదం గ్రీకు భాషలోని పొలిస్ (polis) అనే పదం నుండి ఆవిర్భవించింది. అనగా 'నగర రాజ్యం' అని అర్థం. పాలిటి అనే పదం పాలిటియా (poletieia) అనే గ్రీకు పదం నుండి ఉద్భవించింది. అనగా ప్రభుత్వం మరియు రాజ్యాంగం అని అర్థం.

**నిర్వచనం**

* **గార్నర్:** "రాజనీతి శాస్త్రం రాజ్యంతో ప్రారంభమవుతుంది, రాజ్యంతోనే అంతరిస్తుంది."

* **పాల్ జానెట్:** "రాజ్య మూలాధారాలను, ప్రభుత్వ సూత్రాలను తెలిపే సామాజిక శాస్త్రమే రాజనీతిశాస్త్రం."

* **రాబర్ట్ దాల్:** "అధికారాన్ని, శక్తిని, వాటి ప్రభావాన్ని శాస్త్రీయంగా అధ్యయనం చేసేది రాజనీతిశాస్త్రం."

**రాజనీతిశాస్త్రం పరిధి:**

1. **రాజ్య అధ్యయనం:** రాజ్యం యొక్క ఆవిర్భావం, పరిణామక్రమం, రాజ్యం యొక్క ఆవశ్యకత, రాజ్య స్వభావం దాని యొక్క ముఖ్య విధులు అదేవిధంగా రాజ్యానికి పౌరుడికి మధ్యగల సంబంధాల గూర్చి రాజనీతిశాస్త్రం అధ్యయనం చేస్తుంది.

TSBIE

2. **ప్రభుత్వాల అధ్యయనం:** రాజ్యం యొక్క ఆశయాలను మరియు లక్ష్యాలను సాధించడంలో కీలకపాత్ర పోషించే ప్రభుత్వాన్ని గూర్చి రాజనీతిశాస్త్రం అధ్యయనం చేస్తుంది. ప్రభుత్వ నిర్మాణాన్ని అందులోని శాఖలతోపాటు వివిధ రకాలైన ప్రభుత్వ రకాలను గూర్చి కూడా అధ్యయనం చేస్తుంది.

3. **సమాజాన్ని గూర్చి అధ్యయనం:** రాజనీతిశాస్త్ర పితామరుడైన అరిస్టాటిల్ "మానవుడు సంఘజీవి" అని పేర్కొన్నాడు. అనగా మానవుడి జీవనంలో అత్యంత కీలకపాత్రను పోషించే సమాజంలో రాజ్యానికి, ప్రభుత్వానికి మధ్యగల సంబంధాలను గూర్చి రాజనీతిశాస్త్రం అధ్యయనం చేస్తుంది.

4. **సంఘాలు, సంస్థల అధ్యయనం:** వ్యక్తుల ఉన్నతాభివృద్ధిలో ముఖ్య పాత్రను పోషించే వివిధ రకాలైన సంస్థలను గూర్చి అదేవిధంగా రాజ్యానికి సంస్థలతో గల సంబంధాల గూర్చి రాజనీతిశాస్త్రం అధ్యయనం చేస్తుంది. సంస్థల స్వభావం, వాటి చర్యల గూర్చి అధ్యయనం చేస్తుంది.

5. **హక్కులు, విధుల అధ్యయనం:** మానవుల ఉన్నతాభివృద్ధికి అవసరమైన హక్కులతోపాటు వారు నిర్వర్తించవలసిన విధులను గురించి రాజకీయ సమాజంలో వాటి ప్రాధాన్యతను గూర్చి రాజనీతిశాస్త్రం అధ్యయనం చేస్తుంది. మానవ హక్కులు మరియు పౌర హక్కులను విశ్లేషిస్తుంది.

6. **జాతీయ, అంతర్జాతీయ అంశాల అధ్యయనం:** జాతీయ రాజ్యాల, సార్వభౌమాధికార రాజ్యాల ఆవిర్భావం తరువాత రాజ్యాల మధ్య గల సంబంధాలు అనగా అంతర్జాతీయ విషయాలు, సమస్యలను గూర్చి రాజనీతి శాస్త్రం అధ్యయనం చేస్తుంది. అంతర్జాతీయ సంస్థలు, వాటితో రాజ్యాలకు గల సంబంధాలను అధ్యయనం చేస్తుంది.

7. **రాజనీతి భావనలను గూర్చి అధ్యయనం:** శాసనం, స్వేచ్ఛ, సమానత్వం మరియు ప్రభుత్వ సార్వభౌమాధికారం మొదలైన రాజనీతి భావనలు మరియు ప్రభుత్వ వ్యవహారాలలో ముఖ్యపాత్రను పోషిస్తాయి. అందువలన రాజనీతి భావనలను గూర్చి కూడా రాజనీతిశాస్త్రం అధ్యయనం చేస్తుంది.

8. **తులనాత్మక రాజకీయాల అధ్యయనం:** ప్రపంచంలోని వివిధ రకాలైన ప్రభుత్వాల నిర్మాణాలు, వాటి మధ్యగల తేడాలను, అవి నిర్వర్తించే విధులను గూర్చి మరియు ప్రభుత్వ విధానాలను రాజనీతిశాస్త్రం తులనాత్మకంగా అధ్యయనం చేస్తుంది.

❊ ❊ ❊ ❊ ❊

TSBIE

యూనిట్ 2

# రాజ్యం

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. సమాజం అంటే ఏమిటి?**

జ. అరిస్టాటిల్ – “మానవుడు సంఘజీవి” అని పేర్కొన్నారు. సమాజం అనేకమంది వ్యక్తులు, వివిధ సమూహాలు, అనేక సంస్థల సముదాయంగా ఏర్పడినటువంటి వ్యవస్థ సమాజం. మానవుల మధ్య సంబంధాలను నెలకొల్పుతుంది.

**2. ప్రభుత్వం**

జ. రాజ్యం యొక్క లక్ష్యాలు, ఆశయాలు నెరవేర్చేత సాధనమే ప్రభుత్వం. ప్రభుత్వం అనేది శాసనశాఖ, కార్యనిర్వాహక మరియు న్యాయశాఖలచే నిర్ణయింపబడిన యంత్రాంగం. పరిపాలనకు సంబంధించిన శాసనాలను రూపొందించి ప్రజల సమష్టి ప్రయోజనాల సాధనకై ప్రభుత్వం అమలుచేస్తుంది.

**3. ఏకత్వ సార్వభౌమాధికార సిద్ధాంతం**

జ. ఈ సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన వారు జాన్ ఆస్టిన్. సార్వభౌముడు ప్రజలకు జారీచేసిన ఆజ్ఞయే శాసనం. రాజ్యంలో ఒకే సార్వభౌమాధికారం ఉంటుంది. అది రాజ్యానికి మాత్రమే చెందినది. ఆ అధికారం తిరుగులేని అత్యున్నత అధికారి అని పేర్కొనే సిద్ధాంతం ఏకత్వ సార్వభౌమాధికార సిద్ధాంతం.

**4. బహుతా సార్వభౌమాధికార సిద్ధాంతం**

జ. సమాజం సమాఖ్యయుతం. అందులో అనేక సంస్థలు ఉంటాయి. అందులో రాజ్యం కూడా ఒకటి. అందువలన అధికారం కూడా అన్ని సంస్థలకు ఉంటుందని అనగా రాజ్యంలో అనేక అధికారాలు ఉండాలని పేర్కొనే సిద్ధాంతమే బహుతా సార్వభౌమాధికార సిద్ధాంతం. ఈ సిద్ధాంతాన్ని గూర్చి పేర్కొన్న వారు వాన్ గిర్కి, హెచ్.జీ. లాస్కీ బార్కర్ మొదలైనవారు.

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. ఏవైనా నాలుగు రకాల సార్వభౌమాధికారాలను తెలపండి.**

జ. రాజ్యం యొక్క అత్యున్నాధికారమైన సార్వభౌమాధికారాన్ని వ్యక్తీకరించే కోణాలను అనుసరించి అనేక రకాలుగా వర్గీకరించండ జరిగింది.

1. నామమాత్రము సార్వభౌమాధికారం
2. వాస్తవిక సార్వభౌమాధికారం
3. చట్టబద్ధ సార్వభౌమాధికారం
4. రాజకీయ సార్వభౌమాధికారం

TSBIE

1. **నామమాత్రము సార్వభౌమాధికారం:** రాజ్యానికి సంబంధించిన అధికారాలన్ని కూడా పేరుకు మాత్రమే కలిగియుండి, వాస్తవంలో అధికారాలను మరొకరు నిర్వహించడాన్ని నామమాత్రపు సార్వభౌమాధికారిగా పేర్కొంటారు. భారత రాష్ట్రపతి మరియు బ్రిటీష్ రాణి నామమాత్రపు సార్వభౌమాధికారానికి మంచి ఉదాహరణలుగా పేర్కొనవచ్చును.
2. **వాస్తవిక సార్వభౌమాధికారం:** సార్వభౌమాధికారాన్ని కలిగియున్న వారు పేరుకు మాత్రమే కలిగియున్నప్పుడు వాస్తవంలో సార్వభౌమాధికారిగా పేర్కొంటారు. భారతదేశంలో సార్వభౌమాధికారం దేశాధిపతియైన రాష్ట్రపతి కలిగి ఉన్నప్పటికి ప్రధానమంత్రి నేతృత్వంలో మంత్రిమండలి వాస్తవిక అధికారాలను నిర్వర్తిస్తుంది.
3. **చట్టబద్ధ సార్వభౌమాధికారం:** రాజ్యంలోని ప్రజలకు మరియు సంస్థలన్నింటికి ఆజ్ఞలను అనగా చట్టాలను జారీ చేయగలిగే అధికారం ఎవరియందు ఉంటుందో వారిని చట్టబద్ధ సార్వభౌమాధికారిగా పేర్కొంటారు. ఉదా: భారత రాష్ట్రపతితో కూడిన పార్లమెంట్.
4. **రాజకీయ సార్వభౌమాధికారం:** ప్రజాస్వామ్య దేశాలలో సార్వభౌమాధికారం ప్రాధాన్యతను కలిగివుంటుంది. ప్రజాభిప్రాయాన్ని వ్యక్తీకరించే సాధనాలు మరియు సంస్థలయందు రాజకీయ సార్వభౌమాధికారం ఉంటుంది. ప్రజాస్వామ్య రాజకీయ ప్రక్రియను ప్రభావితం చేస్తాయి.

**2. రాజ్యానికి - ప్రభుత్వానికి మధ్యగల వ్యత్యాసాలను తెలపండి.**

జ. రాజ్యాన్ని మరియు ప్రభుత్వాన్ని రాజనీతి పరిభాషలో పర్యాయపదాలుగా వినియోగిస్తున్నారు. రాజ్య లక్ష్యాలను ప్రభుత్వం ద్వారా నెరవేర్చబడతాయి. రాజ్యం అనగా ఆచరణలో ప్రభుత్వం అని పేర్కొన్నప్పటికి ఈ రెండింటి మధ్య కొన్ని వ్యత్యాసాలు కూడా కలవు.

| రాజ్యం | ప్రభుత్వం |
|---|---|
| 1. రాజ్యంలో ప్రజలందరూ భాగస్వాములు. | 1. ప్రభుత్వంలో కొంతమంది మాత్రమే భాగస్వాములు. |
| 2. రాజ్యం శాశ్వతమైనది. | 2. ప్రభుత్వాలు తాత్కాలికం. ఎందుకనగా ప్రతి 5 సం॥ రాలకు మారవచ్చును. |
| 3. రాజ్యానికి సార్వభౌమాధికారం ఉంటుంది. | 3. రాజ్యం పేరుమీద ప్రభుత్వం సార్వభౌమాధికారం వినియోగిస్తుంది. |
| 4. రాజ్యంలో వ్యక్తులకు సభ్యత్వం తప్పనిసరి. | 4. ప్రభుత్వంలో ప్రజల భాగస్వామ్యం ఐచ్ఛికం. |
| 5. రాజ్యం అనేది ఒక అమూర్త భావన. | 5. ప్రభుత్వం నిర్దిష్ట నిర్మాణం కలిగినది. |
| 6. రాజ్యాలన్నీ ఒకే విధంగా ఉంటాయి. | 6. ప్రభుత్వాలు రాజ్యాలను బట్టి రకరకాలుగా ఉంటాయి. |

**3. రాజ్యం మరియు సమాజం మధ్యగల వ్యత్యాసాలను తెలపండి.**

జ. రాజ్యం మరియు సమాజం అనే పదాలను పర్యాయపదాలుగా ఉపయోగించడం జరుగుచున్నది. రాజ్యం-సమాజాల మధ్య విడదీయలేని సంబంధం ఉన్నప్పటికీ ఈ రెండింటి మధ్య కొన్ని వ్యత్యాసాలు కూడా కలవు.

| రాజ్యం | సమాజం |
|---|---|
| 1. రాజ్యం ఒక రాజకీయపరమైన సంస్థ. | 1. సమాజం ఒక సాంఘిక సంస్థ. |
| 2. రాజ్యానికి నిర్దిష్ట భౌగోళిక సరిహద్దులుంటాయి. | 2. సమాజానికి నిర్దిష్ట భౌగోళిక సరిహద్దులు ఉండక పోవచ్చును. |
| 3. రాజ్యం అనేది ప్రభుత్వ సంస్థచేత నిర్వహించబడుతుంది. | 3. సమాజ నిర్వహణకు ఎలాంటి సంస్థ ఉండదు. |

| | |
|---|---|
| 4. రాజ్యం అనేది ప్రభుత్వం ద్వారా రూపొందించే శాసనమనే అధికారం ద్వారా నిర్వహిస్తాయి. | 4. సమాజ నిర్వహణకు ఎలాంటి అధికారాలు ఉండవు. |
| 5. రాజ్యానికి మాత్రమే సార్వభౌమాధికారం ఉంటుంది. | 5. సమాజానికి సార్వభౌమాధికారం ఉండదు. ఆచార, సాంప్రదాయాల ద్వారా నిర్వహించబడుతుంది. |
| 6. రాజ్యం రాజకీయ కార్యకలాపాలను నిర్వహిస్తుంది. | 6. సమాజం భిన్నమైన సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక కార్యకలాపాలను నిర్వర్తిస్తుంది. |
| 7. రాజ్యం అనేది సమాజం ద్వారా ఏర్పాటైనది. | 7. సమాజం సహజసిద్ధంగా రాజ్యంకంటే ముందుగా ఏర్పడినది. |

## వ్యాసరూప సమాధాన ప్రశ్నలు (10 మార్కులు)

**1. రాజ్యాన్ని నిర్వచించి, దానికి గల మౌలిక లక్షణాలను చర్చించండి.**

జ. సంఘజీవియైన మానవుడు నిర్మించుకున్న సంస్థలన్నింటిలో రాజ్యం అత్యంత ముఖ్యమైనది. కారణం రాజ్యం అత్యున్నతమైన సార్వభౌమాధికారం కలిగివుండటమే. సామాజిక, రాజకీయ జీవనంలో ఎదురయ్యే వైరుధ్యాలను, వైషమ్యాలను, భేదాలను తొలగించి సామరస్యపూర్వక జీవనాన్ని అందించడం రాజ్యం యొక్క ముఖ్య ఉద్దేశం. ప్రాచీన గ్రీకు నగర రాజ్యాలను మొదలుకొని నేటి ఆధునిక జాతీయ రాజ్యాలవరకు అనేక పరిణామాలు చెంది రాజ్యం నేడు పరిపూర్ణతను సంతరించుకొన్నది.

**అర్థ వివరణ**

ఇటలీ రాజనీతి శాస్త్రవేత్త మాకియవెల్లి తన ప్రసిద్ధ గ్రంథమైన 'ది ప్రిన్స్'లో ఇటలీ భాషలో వినియోగించిన 'లా స్టాటో' అనే పదం ఆంగ్లభాషలోని 'state' అనే పదానికి పర్యాయపదంగా వాడటం తదనంతరకాలంలో 'స్టేట్' (రాజ్యం) అనే పదం ప్రాచుర్యం పొందింది.

**నిర్వచనం**

"ఒక నిర్ణీత భూభాగంలో శాసనబద్ధమైన జీవితానికి సంఘటితం కాబడిన ప్రజలే రాజ్యం." – ఉడ్రోవిల్సన్

"ఒక నియమిత భౌగోళిక ప్రాంతంలో ప్రభుత్వం మరియు పాలితులు విభజితులై ఇతర సంస్థలన్నింటి మీద ఆధిక్యం కలిగివుండే ప్రాదేశిక సంఘమే రాజ్యం." – హెచ్.జె. లాస్కీ

**రాజ్యం–మౌలిక లక్షణాలు**

రాజ్యాన్ని అనేకమంది శాస్త్రవేత్తలు నిర్వచించిన దానిప్రకారం రాజ్యం యొక్క మౌలిక లక్షణాలను ఈవిధంగా పేర్కొనవచ్చు.

1. **ప్రజలు:** రాజ్యం యొక్క మౌలిక లక్షణాలలో మొదటి అంశం ప్రజలు. రాజ్యం అనే సంస్థను ప్రజలే నిర్మించుకున్నారు. అందువలన ప్రజలు లేకుండా రాజ్యాన్ని ఊహించలేము. రాజ్యంలో ఎంత జనాభా ఉండాలి అనే అంశంపై రాజ్యాల మధ్య రాజనీతి శాస్త్రవేత్తల మధ్య భిన్నాభిప్రాయాలు కలవు. ప్లేటో తన ఆదర్శ రాజ్య జనాభా 5040 ఉండాలని పేర్కొన్నాడు. అరిస్టాటిల్ రాజ్య జనాభా మరీ ఎక్కువ అదేవిధంగా తక్కువ కాకుండా ఉండాలని పేర్కొన్నాడు.

TSBIE

2. **ప్రదేశం:** రాజ్య ప్రజలు నివసించడానికి భూభాగం అత్యంత ఆవశ్యకమైన లక్షణం. ప్రదేశం అనేది రాజ్యం యొక్క నిర్దిష్ట భౌగోళిక ప్రాంతాన్ని మరియు సరిహద్దులను సూచిస్తుంది. ప్రదేశం రాజ్యంనుండి విడదీయలేనటువంటి అంశం. రాజ్యం యొక్క భూభాగ పరిధిలోనికి సారవంతమైన నేలలు, పర్వతాలు, నదులు, గనులు మొదలైన వాటితోపాటు ఆకాశంలోని కొంతభాగం వరకు సముద్ర జలాలలో 12 నాటికన్ మైళ్ళ వరకు రాజ్యపరిధిలోకి వస్తాయి.

3. **ప్రభుత్వం:** రాజ్యం మానవుడి యొక్క ప్రాథమిక అవసరాలను తీర్చడానికి ఆవిర్భవించి అతడికి ఉత్తమ జీవితాన్ని ప్రసాదించడానికి కొనసాగుతుంది. రాజ్యం యొక్క లక్ష్యాలు, ఆశయాలు ప్రభుత్వం ద్వారా నెరవేర్చబడతాయి. ప్రభుత్వం రాజ్యం యొక్క సాధనంగా ఉపయోగిస్తారు. రాజ్యం ప్రజల మధ్యన శాంతిభద్రతలను నెలకొల్పడంతోపాటు చట్టాలను రూపొందించి ప్రజల అభివృద్ధికై మరియు వారి సంక్షేమం కోసం పనిచేస్తాయి.

4. **సార్వభౌమాధికారం:** రాజ్యం యొక్క లక్షణాలలో అత్యంత ముఖ్యమైనది సార్వభౌమాధికారం. రాజ్యానికి ఆత్మ వంటిది. రాజ్యానికి ఉండే అత్యున్నతమైన తిరుగులేని అధికారమే సార్వభౌమాధికారం. రాజ్యాన్ని ఇతర సంస్థలకంటే ఉన్నతమైనదిగాను, విశిష్టమైనదిగాను నిలబెట్టేది సార్వభౌమాధికారం. రాజ్యంలో అంతర్గతంగా వ్యక్తులపై మరియు సంస్థలపై ఆధిపత్యాన్ని కలిగివుంటుంది. బహిర్గతంగా రాజ్యం యొక్క స్వతంత్ర ప్రతిపత్తిని తెలుపుతుంది.

5. **అంతర్జాతీయ గుర్తింపు:** నేటి ఆధునిక ప్రపంచం పరస్పర ఆధారితం, అనగా ఒకదేశం అభివృద్ధి చెందాలంటే మరొకదేశం యొక్క సహకారం తప్పనిసరి. అందువలన అంతర్జాతీయ గుర్తింపు అనేది ఇటీవలి కాలంలో రాజ్యం యొక్క మౌలిక లక్షణంగా గుర్తించబడినది. నేటి ఆధునిక రాజ్యాలకు ఐక్యరాజ్యసమితి గుర్తింపు అనేది ఆవశ్యకమైన అంశంగా భావించవచ్చును.

**2. సార్వభౌమాధికారం అంటే ఏమిటి? దాని ముఖ్య లక్షణాలను పేర్కొనండి.**

జ. ఆధునిక రాజ్యాల యొక్క లక్షణాలలో అత్యంత ముఖ్యమైనది సార్వభౌమాధికారం. సార్వభౌమాధికారం లేనిదే రాజ్యానికి స్వతంత్రత ఉండదు. రాజ్యం ఇతర సంస్థలకంటే భిన్నమైనదిగాను, ఉన్నతమైనదిగాను ఉండటానికి ప్రధాన కారణం రాజ్యం సార్వభౌమాధికారాన్ని కలిగివుండటం. చట్టాలను రూపొందించి శాసన మరియు కార్యనిర్వాహక అధికారం కలిగియుండటానికి శిక్షలు అమలుచేయడానికి సార్వభౌమాధికారమే కారణం.

**నిర్వచనాలు**

"పౌరులపైన, పాలితులపైన శాసనాతీతమైన అత్యున్నతమైన రాజ్యాధికారమే సార్వభౌమాధికారం." – జీన్ బోడిన్

"రాజ్యం యొక్క అత్యున్నతాభీష్టమే సార్వభౌమాధికారం." – విల్లోభి

**సార్వభౌమాధికారం–లక్షణాలు**

1. నిరపేక్షమైనది
2. సార్వజనీనమైనది
3. శాశ్వతమైనది
4. అనన్య సంక్రామత్వం కలది
5. అవిభాజ్యమైనది

1. **నిరపేక్షమైనది:** రాజ్యం యొక్క సార్వభౌమాధికారం నిరపేక్షమైనది. అనగా అపరిమితమైనది అని అర్థం. సార్వభౌమాధికారిని శాసించే సంస్థలు వారికి ఆదేశాలు జారీచేయగలిగిన అధికారం రాజ్యంలో ఎవరికి

TSBIE

ఉండదు. మెయిట్ లాండ్ వంటి శాస్త్రవేత్తలు పరిమితులున్నాయని పేర్కొన్నప్పటికి వాస్తవంలో ఒక స్వతంత్ర అధికారం అనేది వాస్తవం.

2. **సార్వజనీనమైనది:** రాజ్యానికి గల అత్యున్నతమైన సార్వభౌమాధికారం రాజ్యంలోని ప్రజలందరికి, సంస్థలకు ఒకేవిధంగా వర్తిస్తుంది. సార్వభౌమాధికారి యొక్క పరిధి నుండి ఎవరికి ఎలాంటి మినహాయింపులు ఉండవు. విదేశీ రాయబారులకు మరియు దౌత్యవేత్తలకు కొన్ని మినహాయింపులు ఉంటాయి.

3. **శాశ్వతత్వం:** సార్వభౌమాధికారం రాజ్యానికి ఉండే శాశ్వత అధికారి సార్వభౌమాధికారం ఉన్నంతవరకే రాజ్యం ఒక రాజ్యంగా కొనసాగుతుంది. సార్వభౌమాధికారాన్ని కోల్పోతే రాజ్యానికి మనుగడ ఉండదు. సార్వభౌమాధికారాన్ని వినియోగించి ప్రభుత్వాలు మారవచ్చును కాని సార్వభౌమాధికారం మాత్రం ఎప్పటికి మారదు ఎందుకంటే అది శాశ్వతమైనది.

4. **అనన్య సంక్రామత్వం కలది:** రాజ్యం యొక్క సార్వభౌమాధికారాన్ని మరొక రాజ్యానికి, సంస్థలకు లేదా వ్యక్తులకు బదిలీ చేయడానికి అవకాశం లేదు. ఒక వ్యక్తి శరీరం నుండి ఆత్మను అనగా ప్రాణాన్ని వేరుచేయడం సాధ్యంకాదో అదేవిధంగా రాజ్యంనుండి సార్వభౌమాధికారాన్ని విడదీయుటకు అనగా బదిలీ చేయుటకు అవకాశం లేదు.

5. **అవిభాజ్యమైనది:** సార్వభౌమాధికారాన్ని విభజించుటకు అవకాశం లేదు. సార్వభౌమాధికారాన్ని విభజించినట్లు అయితే రాజ్యం మనుగడను కొనసాగించలేదు. సముఖ్య వ్యవస్థలో కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య జరిగేది పాలనా అధికారాల పంపిణీ అనగా బాధ్యతల పంపిణీ మాత్రమే కాని సార్వభౌమాధికారాన్ని విభజించడం మాత్రంకాదు.

❋ ❋ ❋ ❋ ❋

TSBIE

యూనిట్ **4**

# రాజనీతి భావనలు

## శాసనం

### స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. శాసనం యొక్క ఏవైనా మూడు ఆధారాలను తెలపండి.**

జ. రాజ్యం జారీచేసే ఆజ్ఞే శాసనం. శాసనాన్ని రాజ్యం గుర్తించి అమలు చేస్తుంధి. రాజ్యం శాసనానికి ప్రధాన మూలాధారం. రాజ్య లక్ష్యాన్ని సాధించటానికి శాసనాలు రూపొందించి అమలు చేయబడతాయి. శాసనం ఏ ఒక్క మూలాధారం నుండి కాకుండా వివిధ మూలాధారాల నుంచి ఏర్పడి అభివృద్ధి చెందాయి.

**శాసన మూలాధారాలు**

1. **ఆచారాలు:** ప్రాచీన కాలంలో వ్యక్తుల మధ్య ఏర్పడిన వివాదాల పరిష్కారానికి సమాజంలో అమలులో ఉన్న ఆచారాలను, సంప్రదాయాలను ఆధారంగా తీసుకొనేవారు. వీటికి ప్రజల మద్దతు ఉండడంతో అందరూ పాటించేవారు. కాలక్రమంలో రాజ్యం అవతరించాక ఈ ఆచారాలకు శాసన రూపం కల్పించబడింది. ఇంగ్లాండ్ రాజ్యాంగ చట్టం ఆచారాలు, సంప్రదాయాలపై ఆధారపడింది.
2. **మతం:** ప్రాచీన కాలంలో ఆచారాలు, మతానికి పరస్పర సన్నిహిత సంబంధం ఉండేది. శాసన నిర్మాణంలో మతం ముఖ్య పాత్రను పోషించింది. ఈ శాసనాలనే ఆధ్యాత్మిక శాసనాలు అంటారు. భారతదేశంలో హిందూ శాసనాలు, ఇస్లామిక్ శాసనాలు మత సంప్రదాయాలకు అనుగుణంగా రూపొందించబడ్డాయి.
3. **న్యాయస్థానాల తీర్పులు:** న్యాయస్థానాలు ఇచ్చే తీర్పులు శాసనాలుగా అమలులోనికి వస్తాయి. ఇవి భవిష్యత్ చట్ట నిర్మాణాలకు ఆధారంగా నిలుస్తాయి. భారతదేశంలో సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పులు శాసనాలకు ప్రధాన ఆధారం.

**2. ఏవైనా నాలుగు రకాల శాసనాల గురించి వివరించండి.**

జ. రాజనీతిశాస్త్రంలో శాసనం అనేది ఒక ముఖ్యమైన భావన. ఒక వ్యక్తి చేయవలసిన, చేయకూడని పనులను తెలిపేదే శాసనం. సమాజంలో అత్యధిక వర్గానికి వర్తించే విధంగా రూపొందించబడిన నియమావళియే శాసనం.

**శాసనం రకాలు**

1. **జాతీయ శాసనం:** రాజ్యపరిధిలో నివసించే ప్రతి వ్యక్తికి జాతీయశాసనం వర్తిస్తుంది. జాతీయ శాసనాన్ని రాజ్యం నిర్మించి, అమలు చేస్తుంది. వ్యక్తికి రాజ్యంతో గల సంబంధాన్ని తెలిపేదే జాతీయ శాసనం.

TSBIE

2. **అంతర్జాతీయ శాసనం:** వివిధ రాజ్యాల మధ్య సంబంధాలను క్రమబద్ధం చేసేదే అంతర్జాతీయ శాసనం. ఈ శాసనాలను ఏ అంతర్జాతీయ వ్యవస్థ రూపొందించదు. వీటిని వివిధ రాజ్యాలు స్వచ్ఛందంగా ఆమోదించి పాటిస్తాయి.
3. **పబ్లిక్ శాసనం:** వ్యక్తికి రాజ్యంతో గల సంబంధాన్ని క్రమబద్ధం చేసేదే పబ్లిక్ శాసనం. ఇది రాజ్యం యొక్క మౌలిక స్వరూపాన్ని, దాన్ని విధులను తెలుపుతుంది. ప్రతి పౌరుడు విధిగా వీటిని పాటించాలి. వీటిని పాటించని వారు శిక్షింపబడతారు.
4. **ప్రైవేటు శాసనం:** వ్యక్తుల మధ్య సంబంధాలను క్రమబద్ధం చేసేదే ప్రైవేట్ శాసనం. ఈ శాసనం సమాజంలో నివసించే వ్యక్తుల బాహ్య ప్రవర్తనను నియంత్రిస్తుంది. వ్యక్తుల మధ్య సమస్యల పరిష్కారానికి న్యాయ వ్యవస్థలు తీర్పులు ఇచ్చినప్పుడు ప్రైవేట్ శాసనాన్ని ఆధారంగా తీసుకుంటాయి.

# స్వేచ్ఛ

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. స్వేచ్ఛను నిర్వచించి, ఏవైనా మూడు రకాల స్వేచ్ఛలను తెలపండి.**

జ. రాజనీతిశాస్త్రంలో గల వివిధ రాజనీతి భావనల్లో స్వేచ్ఛ ఒకటి. వ్యక్తులు తమ అభీష్టం మేరకు తామే పాలించుకోవడానికి కావలసిన పరిస్థితులను కల్పించేదే స్వేచ్ఛ. స్వేచ్ఛను ఆంగ్లంలో లిబర్టీ అంటారు. ఈ పదం 'లిబర్' అనే లాటిన్ భాష పదం నుండి అవతరించింది. దీని అర్థం 'స్వాతంత్ర్యం' లేదా 'స్వతంత్రం'గా ఉండటం.

**నిర్వచనాలు**

1. "నిర్బంధం, నియంతృత్వం నుంచి విముక్తి పొంది, వ్యక్తి ఇష్టానుసారం సహజ హక్కులను అనుభవించడమే స్వేచ్ఛ." – ఆర్.ఎన్. గ్రిల్‌క్రిస్ట్
2. 'మితి మీరని పాలనయే స్వేచ్ఛ." – జె.ఆర్. సిలీ.

**స్వేచ్ఛ – రకాలు**

1. **సహజ స్వేచ్ఛ:** రాజ్యం అవతరించటానికి పూర్వం ప్రాకృతుక వ్యవస్థలో మానవులు అనుభవించిన అపరిమితమైన స్వేచ్ఛే సహజ స్వేచ్ఛ. ప్రస్తుత సమాజంలో సహజ స్వేచ్ఛ అనేదిలేదు. సహజ స్వేచ్ఛ అరాచకానికి, అన్యాయానికి పర్యాయపదంగా నిలిచింది.
2. **పౌర స్వేచ్ఛ:** రాజ్యాధికార పరిధికి లోబడి పౌర సమాజంలో వ్యక్తులు అనుభవించే స్వేచ్ఛే పౌర స్వేచ్ఛ. ఇది సహజ స్వేచ్ఛకు వ్యతిరేకమైంది. జీవించే హక్కు, పని హక్కు, ఆస్తి హక్కు, వాక్ స్వాతంత్ర్యపు హక్కు మొ॥ పౌర స్వేచ్ఛలుగా చెప్పవచ్చు.
3. **రాజకీయ స్వేచ్ఛ:** ప్రభుత్వ వ్యవహారాల్లో వ్యక్తి పాల్గొనే అవకాశాన్ని రాజకీయ స్వేచ్ఛ కల్పిస్తుంది. రాజకీయ స్వేచ్ఛను రాజకీయ హక్కుల ద్వారా అనుభవించవచ్చు. ఓటు హక్కు ఎన్నికల్లో పోటీచేసే హక్కు, ప్రభుత్వ ఉద్యోగం పొందే హక్కు మొదలగునవి రాజకీయ స్వేచ్ఛగా చెప్పవచ్చు.

TSBIE

# న్యాయం

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. సమత**

జ. సమత అనగా న్యాయమూర్తుల ప్రతిపాదిత శాసనాలుగా చెప్పవచ్చు. అమలులో ఉన్న శాసనాలు సమస్యల పరిష్కారానికి ఉపయోగపడనపుడు న్యాయమూర్తులు సమతా ధర్మాన్ని అనుసరించి తీర్పులు ఇస్తారు. ఇవి తదనంతరం శాసనాలుగా కొనసాగుతాయి.

**2. 'సమన్యాయ పాలన'ను నిర్వచించండి.**

జ. 'చట్టం ముందు అందరు సమానమే, చట్టం అందరిని సమానంగా రక్షిస్తుంది' అని తెలిపేదే సమన్యాయపాలన. బ్రిటీష్ రాజ్యాంగ విశిష్ట లక్షణం సమన్యాయ పాలన.

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. న్యాయానికి సంబంధించి ఏవైనా మూడు రకాలను తెలపండి.**

జ. స్వేచ్ఛ, సమానత్వం, శాసనం ఈ మూడు భావనలను సమన్వయం చేస్తూ, ఐక్యం చేయటానికే న్యాయం ఉపయోగపడుతుంది. న్యాయం అనే పదాన్ని ఆంగ్లంలో 'జస్టిస్' (justice) అంటారు. ఈ పదం 'జస్టీషియా' అనే లాటిన్ భాషాపరం నుంచి అవతరించింది. ఇందులో 'జస్' లేదా 'జస్టిస్' అనే పదాలు ఇమిడి ఉన్నాయి. దీని అర్థం 'కలపడం' లేదా 'బంధించడం'. సమాజంలో ఎవరికి నిర్దేశించిన నైతిక విధులను వారే సక్రమంగా నిర్వహించడమే 'న్యాయం' అని చెప్పవచ్చు.

**న్యాయం – రకాలు**

1. **సామాజిక న్యాయం:** సామాజిక న్యాయం అనే భావన సామాజిక భద్రతను ఆశిస్తు, అన్ని రకాల విచక్షతలను తొలగించాలని కోరుకుంటుంది. కులం, మతం, వర్ణ, లింగ, జాతి, పుట్టుక వంటి అంశాల ప్రాతిపదికన కొన్ని వర్గాలకు కల్పించే ప్రత్యేక హక్కులను నిషేధిస్తుంది. అలాగే సమాజంలో కొద్దిమంది ఆధిపత్యాన్ని వ్యతిరేకిస్తూ అత్యధిక జనాభాకు అన్ని అవకాశాలు, పొందటానికి అనుకూల వాతావరణాన్ని కల్పించడం కూడా సామాజిక న్యాయంలో అంతర్భాగం.
2. **ఆర్థిక న్యాయం:** సమాజంలో వస్తువులు, సేవలు న్యాయబద్ధంగా పంపిణీ కావడమే ఆర్థిక న్యాయం. ఇది మానవ సంబంధాలను ఆర్థిక కోణంలో పరిశీలిస్తుంది. ఆర్థిక న్యాయం మనుష్యుల మధ్య ఆదాయం, సంపద, డబ్బు వంటి అంశాల ప్రాతిపదికన ఎటువంటి వ్యత్యాసాలను అనుమతించదు. సమాజంలో ఒక వ్యక్తిని మరొక వ్యక్తి పీడించడాన్ని తొలగిస్తుంది. 'ప్రతి ఒక్కరు వారి సామర్థ్యం మేరకు పనిచేస్తు వారి అవసరాల మేరకు ఆర్థిక వనరులను పొందడం' అనే సూత్రం సారాంశమే ఆర్థిక న్యాయం.
3. **రాజకీయ న్యాయం:** ఎటువంటి వివక్షత లేకుండా ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రతి వ్యక్తికి అవకాశం కల్పించడమే రాజకీయ న్యాయం. రాజకీయ న్యాయం రాజకీయ సమానత్వానికి చిహ్నం. రాజ్యంతో ప్రతి పౌరునికి రాజకీయ హక్కులను కల్పించాలని ఇది కాంక్షిస్తుంది. పౌరులు పాలనా వ్యవహారాల్లో స్వేచ్ఛగా పాల్గొనటానికి ఇది ఉపకరిస్తుంది.

TSBIE

# సమానత్వం

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. సమానత్వానికి సంబంధించి ఏవైనా మూడు రకాలను తెలపండి.**

జ. సమానత్వం, అసమానత్వం అనే రాజనీతి భావనలు అరిస్టాటిల్ కాలంనుంచే ఉన్నాయి. విప్లవానికి గల కారణఆలలో అసమానత్వం ఒకటని అరిస్టాటిల్ పేర్కొన్నాడు. ఒకవిధంగా చెప్పాలంటె అమెరికా, ఫ్రెంచి విప్లవాలకు ప్రధాన కారణం అసమానవత్వం. సమానత్వం అంటే కొందరికి ప్రత్యేక హక్కులు, ప్రత్యేక సౌకర్యాలు అనే దాన్ని నిషేధించి అందరికి సమాన హక్కులు కల్పించడంగా చెప్పవచ్చు.

**సమానత్వం – రకాలు**

1. **సహజ సమానత్వం:** రూసో సామాజిక ఒడంబడికి సిద్ధాంతంలో సహజ సమానత్వం అనే భావన ప్రస్తావించ బడింది. ప్రాకృతుక వ్యవస్థలో మానవుడు రాజ్యం ఏర్పడక ముందు సహజ సమానత్వాన్ని అనుభవించాడని పేర్కొన్నాడు. రాజనీతితత్త్వవేత్తల అభిప్రాయం ప్రకారం సహజ న్యాయసూత్రాల ఆధారంగా సమాజంలో అందరు సమానులే. వీరందరికి సమాన హక్కులుంటాయి.
2. **పౌర సమానత్వం:** సమాజంలో అందరికి పౌర హక్కులు లభించడమే పౌర సమానత్వం. కుల, వర్ణ, జన్మ, మతపరమైన అంశాల్లో ఎలాంటి విచక్షణ లేకుండా సామాజికపరంగా ప్రతి ఒక్కరు సమానత్వాన్ని కలిగివుండడమే పౌర సమానత్వం. ఏ ఒక్కరు ప్రత్యేక హెూదా గాని, అవకాశాలు గాని కలిగివుండరు. సమాజంలో చట్టం ముందు అందరు సమానులే అనే భావన వుంటుంది.
3. **రాజకీయ సమానత్వం:** రాజకీయ సమానత్వం అంటే ప్రజలందరికి సమాన రాజకీయ అవకాశాలు కలిగివుండడం. ప్రతి పౌరుడు ఓటు హక్కు ఎన్నికలలో పోటీచేసే హక్కు, ప్రభుత్వ ఉద్యోగం పొందే హక్కు, ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు మొదలైనవి అనుభవిస్తాడు.

❊ ❊ ❊ ❊ ❊

TSBIE

యూనిట్ **5**

# రాజనీతి భావజాలాలు

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. సహాయ నిరాకరణం**

జ. సహాయ నిరాకరణ అనేది గాంధీజీ చెప్పిన సత్యాగ్రహ రూపాలలో ఒకటి. సహాయ నిరాకరణ అనేది పరోక్షమైన చాలా చిన్నదైన నిరసన. బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా జరిగిన భారత స్వాతంత్ర్య పోరాటంలో ఇది ఒక గొప్ప సంఘటన. భారతీయులు బ్రిటీష్ వారికి తమ సహాయాన్ని నిలిపివెయ్యడమే దీని ఉద్దేశం.

**2. శాసనోల్లంఘనం**

జ. గాంధీజీ ప్రతిపాదించిన సత్యాగ్రహ రూపాలలో ఒకటి శాసనోల్లంఘనం. బ్రిటీష్ పాలననుండి, వారి అన్యాయాల నుండి దేశాన్ని మనల్ని మనం కాపాడుకోవడానికి తీవ్రమైన నిరసననే శాసనోల్లంఘనం. దీన్న వ్యక్తిగతంగా గాని, సామూహికంగాని తెలియజేయవచ్చు.

TSBIE

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. సత్యాగ్రహ భావనను తెలపండి.**

జ. గాంధీ ఉద్దేశంలో సత్యాగ్రహం అంటే ప్రేమతో కూడిన ఒత్తిడి. గాంధీ దక్షిణాఫ్రికాలో ఉన్నప్పుడు సత్యాగ్రహం అనే భావనను మొదటిసారి ఉపయోగించాడు.

సత్యాగ్రహం అంటే తప్పు చేసిన వాడిని హింసించడం కాదు. మనమే క్షోభపడి ఎదుటివాడిలో మార్పు తీసుకురావడం అన్నారు. సత్యాగ్రహం ద్వారా బ్రిటీష్ పాలనను అంతమొందించి సాంఘిక, ఆర్థిక న్యాయాలు సాధించాలని గాంధీ అనుకున్నాడు.

**సత్యాగ్రహం సూత్రాలు**

1. సత్యం అంటే అబద్ధమాడకుండుట
2. అహింస అంటే హింస చేయకుండుట, ప్రేమతో బ్రతకటం
3. సత్యాగ్రాహి జీవితాంతం బ్రహ్మచర్యం పాటించడం
4. అవసరమైన దానికంటె ఎక్కువ భుజించరాదు.
5. దొంగతనం చేయరాదు.
6. తమ కష్టంమీదనే ఆధారపడి జీవించాలి.
7. అంటరానితనం పాటించరాదు.

**సత్యాగ్రహం రూపాలు**

సత్యాగ్రహాన్ని ఈ క్రింది రూపాలలో ఆచరించవచ్చని చెప్పాడు. దీన్ని వ్యక్తిగతంగా గాని, సామూహికంగా గాని తెలియజేయవచ్చన్నాడు. సత్యాగ్రహం పద్ధతులు – 1. శాసనోల్లంఘనం, 2. అహింస, 3. హర్తాల్, 4. హిజ్రత్ మొదలైనవి పాటించడం ద్వారా పలు రకాల అన్యాయాలు నుండి మనల్ని మనం కాపాడుకోగలుగుతాం.

**2. మతం-రాజకీయాలపై గాంధీజి భావాలను వివరించండి.**

జ. గాంధీజీ అభిప్రాయంలో మతంలేని రాజకీయాలు ప్రభుత్వాల్ని, రాజ్య స్థాయిని తగ్గిస్తాయి అంటారు. మనిషి జీవితం నుండి రాజకీయాలను, మతాన్ని విడదీయలేమన్నారు. మతం అంటే మత విశ్వాసాలను గుడ్డిగా నమ్మడం కాదని, నైతిక విలువలతో కూడిన మత విన్యాసాలు ఉండాలని గాంధీ నమ్మాడు. గాంధీ ఎప్పుడూ నైతిక విలువలకు అధిక ప్రాధాన్యతనిచ్చాడు.

మతమనేది సమాజంలోని చెడును తొలగించేదిగా ఉండాలన్నాడు. రాజకీయాలు నైతిక విలువలతో కూడి ఉన్నప్పుడే వ్యక్తుల సాంఘిక, నైతిక స్థాయిలను పెంచుతాయన్నాడు. అయితే గాంధీజీ ఎన్నడూ రాజ్యానికి మతం ఉండాలని చెప్పలేదు. మతమనేది వ్యక్తిలో మానవత్వాన్ని, నైతిక విలువలను, ఆత్మస్థైర్యాన్ని పెంచేదిగా ఉండాలన్నాడు. రాజకీయాలలో అధికారం, నైతికత అనేవి రెండూ సమాంతరంగా ఉండాలని గాంధీ అభిప్రాయ పడ్డాడు.

## వ్యాసరూప సమాధాన ప్రశ్నలు (10 మార్కులు)

**1. గాంధీవాదంపై ఒక వ్యాసం రాయండి.**

జ. భారత జాతిపితగా పేరుపొందిన మహాత్మాగాంధీ అహింస, సత్యాగ్రహం, సత్యం లాంటివి సాధనాలుగా చేసుకుని భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించాడు. తాను బోధించిన దానిని స్వయంగా పాటించి చూపాడు.

**గాంధీయిజం ప్రధాన సూత్రాలు**

1. **అతిభౌతిక ఆదర్శవాదం:** గాంధీజీ అభౌతిక ఆదర్శవాదం వేదాంత చింతనతో కూడి ఉంటుంది. నైతికత, ధార్మికత, అభౌతిక, జైన, బౌద్ధ, వైష్ణవ సూత్రాల సమ్మేళనమే గాంధీయిజం. సమస్త ప్రాణికోటిలో ఉండే సార్వజనీన ఆత్మ, అన్నిచోట్ల ఉండే దైవిక భావన మొదలైనవి గాంధీ తాత్త్విక భావాలు.
2. **నైతిక నిరపేక్షత:** గాంధీజీ నైతిక విలువలకు అధిక ప్రాధాన్యతనిచ్చాడు. గాంధీజీ నైతిక నిరపేక్షత భావాలు మనం వేదాంతంలో చూడవచ్చు. వ్యక్తులు పాటించే నైతిక విలువలు మనుషులను భగవంతుడికి విధేయులుగా ఉండేటట్లు చేస్తుంది.
3. **అహింస-సిద్ధాంతం:** గాంధీజీ అహింస అనే భావాన్ని రాజకీయాలలో తిరుగులేని అస్త్రంగా వాడారు. అహింస అంటే హింస చేయకుండడం. సత్యం, భయం లేకపోవడం అనేవి అహింసకు కావల్సిన కారకాలు.

   దయ, ప్రేమ, భయం లేకపోవడం, అమాయకత్వం, నిస్వార్థం మొదలైనవి అహింసను పాటించడంలో దోహదపడతాయి.

   స్వాతంత్ర్యాన్ని, ప్రజాస్వామ్యాన్ని హింస ద్వారా సాధించలేమని గాంధీజి అభిప్రాయం. అహింస వల్ల మాత్రమే వ్యక్తి స్వేచ్ఛ లభిస్తుందని బలంగా నమ్మాడు.
4. **సత్యాగ్రహం:** గాంధీజీ ఉద్దేశంలో సత్యాగ్రహం అంటే ప్రేమతో కూడిన ఒత్తిడి. సత్యాగ్రహం అంటే తప్పు చేసిన వాడిని హింసించడం కాదు. మనమే క్షోభపడి, ఎదుటి వాడిలో మార్పు తీసుకురావడం అని గాంధీ అభిప్రాయం.

TSBIE

**సత్యాగ్రహం సూత్రాలు**

1. అబద్ధమాడకుండుట
2. హింస చేయకుండుట
3. బ్రహ్మచర్యం పాటించడం
4. దొంగతనం చేయరాదు
5. అంటరానితనం పాటించరాదు మొదలైనవి.

5. **మతం-రాజకీయాలు:** గాంధీజీ అభిప్రాయంలో మతంలేని రాజకీయాలు ప్రభుత్వ స్థాయిని తగ్గిస్తాయి. మనిషి జీవితం నుండి రాజకీయాలను, మతాన్ని విడదీయలేమన్నారు. మతమంటే గుడ్డిగా నమ్మడం కాదని, నైతిక విలువలతో కూడిన మత విశ్వాసాలు ఉండాలని నమ్మాడు. అయితే గాంధీజి రాజ్యానికి మతం ఉండాలని ఎప్పుడూ చెప్పలేదు. మతమనేది సమాజంలోని చెడును తొలగించేదిగా ఉండాలన్నాడు.

6. **లక్ష్యాలు-సాధనాలు:** గాంధీజీ అభిప్రాయంలో సాధనాలు అనుకున్న లక్ష్యాలను సాధించేదిగా ఉండాలి. సాంఘిక, రాజకీయ లక్ష్యాలను సాధించడానికి ప్రేమ, కరుణ, దయ వంటి సాధనాలు ఉపయోగించాలన్నాడు.

   సాధనం అంటే విత్తనంలాంటిది. లక్ష్యం చెట్టులాంటిది. మంచి విత్తనం పెడితే, మంచి చెట్టు పెరిగి మంచి ఫలాలనిస్తుంది అని గాంధీ గారి అభిప్రాయం.

7. **ధర్మకర్తృత్వం:** గాంధీ లక్ష్యం రామరాజ్యాన్ని స్థాపించడం. దానిద్వారా ప్రజలందరి సంక్షేమం సాధించడం. ధర్మకర్తృత్వం అంటే ప్రతి వ్యక్తి తమ ఆస్తికి కేవలం ధర్మకర్తగా మాత్రమే ఉండాలి. తమకు ఎంత కావాలో అంతే ఉంచుకొని మిగిలిన దాన్నంతా ఇతరులకు ఇచ్చివేయాలి.

❊ ❊ ❊ ❊ ❊

TSBIE

యూనిట్ **6**

# హక్కులు - విధులు

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. మానవ హక్కుల లక్ష్యాలను తెలపండి.**

జ. మానవ హక్కులు పౌరుల ఆర్థిక, రాజకీయ, సామాజిక హక్కులకు ప్రోత్సాహం ఇస్తాయి. ప్రపంచంలో స్వేచ్ఛ, న్యాయం, శాంతిని స్థాపించడానికి మానవ హక్కులు తోడ్పడతాయి.

**2. విధుల వర్గీకరణను తెలపండి.**

జ. విధులు రెండు రకాలు. 1. నైతిక విధులు, 2. చట్టబద్ధమైన విధులు.
చట్టబద్ధమైన విధులు తిరిగి రెండు రకాలు. 1. సానుకూల విధులు, 2. ప్రతికూల విధులు.

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. రాజకీయ హక్కులను వివరించండి.**

జ. పౌరులు రాజకీయాల్లో, ప్రభుత్వ వ్యవహారాల్లో పాల్గొనడానికి ఈ హక్కులు అవకాశాలను కల్పిస్తాయి. ఈ హక్కుల సద్వినియోగం పైననే ప్రజాస్వామ్య విజయం ఆధారపడి ఉంది. పౌరులు ప్రజాస్వామ్యంలో మాత్రమే ఈ హక్కులను సంపూర్ణంగా అనుభవిస్తారు. రాజకీయ సమాజం ఏర్పాటులో ఈ హక్కులు కీలకపాత్ర పోషిస్తాయి. ఈ క్రింద పేర్కొన్నవి కొన్ని ముఖ్యమైన రాజకీయ హక్కులు.

1. **ఓటు హక్కు:** వయోజన పౌరులందరికీ కుల, మత, వర్ణ, లింగ భేదాలు లేకుండా ఈ హక్కును కలిగివుంటారు. కాని విదేశీయులకు, మైనర్లకు ఈ హక్కు వర్తించదు. శాసన సభలో తమ ప్రతినిధులను ఎన్నుకొనేందుకు పౌరులు ఈ హక్కును వినియోగిస్తారు.

2. **ఎన్నికలలో పోటీచేసే హక్కు:** పౌరులు శాన సభలకు అభ్యర్థులుగా పోటీ చేయడానికి ఈ హక్కు అవకాశం కల్పిస్తుంది. రాజకీయంలో ఆసక్తి, సామర్థ్యం కలిగిన పౌరులు రాజకీయాల్లో చురుకుగా పాల్గొనడానికి ఈ హక్కు వీలు కల్పిస్తుంది.

3. **ప్రభుత్వ పదవులు చేపట్టే హక్కు:** పౌరులు వివిధ రకాల ప్రభుత్వ పదవులను చేపట్టి నిర్వహించేందుకు ఈ హక్కు వీలు కల్పిస్తుంది. ప్రభుత్వాధికారాన్ని ఎంతో హుందాగా నిర్వహించేందుకు ఈ హక్కు పౌరులకు సహాయకారిగా ఉంటుంది.

TSBIE

4. **విజ్ఞాపన హక్కు:** పౌరులు తమ అవసరాలను, సమస్యలను ప్రభుత్వం దృష్టికి విజ్ఞప్తుల ద్వారా తెచ్చేందుకు ఈ హక్కు దోహదపడుతుంది. ఈ హక్కు ద్వారా ప్రజలు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చి తగిన పరిష్కారాలను పొందుతారు.

5. **ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు:** ప్రభుత్వ సిబ్బంది పాల్పడే అనేక అవకతవకలను విమర్శించేందుకు ఈ హక్కు వీలు కల్పిస్తుంది. దీనివల్ల ప్రభుత్వం అప్రమత్తంగా, జాగ్రత్తగా ఉండటానికి అవకాశం ఉంది.

**2. మానవ హక్కులపై సంక్షిప్తంగా సమాధానం వ్రాయండి.**

జ. 1. ఐక్యరాజ్యసమితి 1948 డిసెంబర్ 10వ తేదీన విశ్వమానవ హక్కుల ప్రకటన చేసింది. అప్పటినుండి ఆ రోజును ప్రపంచ మానవ హక్కుల దినంగా పాటించడమైనది.
2. ప్రపంచంలో స్వేచ్ఛ, న్యాయం, శాంతిని స్థాపించడంలో మానవ హక్కులు కీలకపాత్ర పోషిస్తాయి.
3. మానవ హక్కులు జాతీయ, అంతర్జాతీయ చట్టాలు, ఒప్పందాల చేత రక్షించబడతాయి.
4. సమాజంలోని ప్రతివర్గానికి మానవ హక్కులు వర్తించేలా ఐక్యరాజ్య సమితి కృషిచేసింది.
5. ఐక్యరాజ్యసమితిలోని సభ్య రాజ్యాలన్నీ మానవ హక్కుల పట్ల సంపూర్ణ విశ్వాసాన్ని ప్రకటించాయి.

**భారత రాజ్యాంగం – మానవ హక్కులు**

1. ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల ప్రకటనలో పేర్కొనబడిన అనేక హక్కులు భారత రాజ్యాంగంలో పొందుపర్చబడ్డాయి.
2. భారత రాజ్యాంగంలో 19 నుండి 28 వరకు గల ఆర్టికల్స్ ప్రాథమికంగా వ్యక్తి స్వేచ్ఛకు, మానవ హక్కులకు సంబంధించినవి.
3. ఇవి వ్యక్తి ప్రాణం, స్వేచ్ఛ, సమానత్వంనకు సంబంధించినవి.
ఉదా: 19వ ఆర్టికల్ వాక్స్వాతంత్ర్యం, 20వ ఆర్టికల్ ప్రాణ రక్షణ, 23వ ఆర్టికల్ వెట్టిచాకిరి నిషేధం మొదలైనవి.

**3. ప్రాథమిక విధులను వివరించండి.**

జ. భారత రాజ్యాంగంలో 1976లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రాథమిక విధులను చేర్చడం జరిగింది. రాజ్యాంగంలోని 4(ఎ) భాగంలో వీటిని పొందుపరిచారు. అవి

1. రాజ్యాంగాన్ని, జాతీయ పతాకాన్ని, జాతీయ గీతాన్ని ప్రతి పౌరుడు గౌరవించాలి.
2. స్వాతంత్ర్యోద్యమ లక్ష్యసాధనకు ప్రతి పౌరుడు కృషి చేయాలి.
3. దేశ సార్వభౌమత్వాన్ని, సమైక్యతను పరిరక్షించాలి.
4. దేశ రక్షణ, జాతీయ సేవా కార్యక్రమాల్లో పాల్గొనడానికి పౌరులు సిద్ధంగా ఉండాలి.
5. ప్రజల మధ్య సోదరభావం కలిగివుండాలి. మహిళలను గౌరవించాలి.
6. భారత సంస్కృతి పరిరక్షణకు ప్రతి పౌరుడు తోడ్పడాలి.
7. ప్రకృతి రమణీయతను పరిరక్షించాలి, ప్రాణికోటి పట్ల దయ కలిగివుండాలి.
8. వైజ్ఞానిక, మానవతా దృక్పథాలను అలవర్చుకోవాలి.
9. ప్రభుత్వ ఆస్తులను రక్షించాలి. హింసను విడనాడాలి.
10. సమష్టి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి.
11. 6 నుండి 14 సంవత్సరాలలోపు పిల్లలను విధిగా పాఠశాలకు పంపించే బాధ్యత తల్లిదండ్రులదే.

TSBIE

## వ్యాసరూప సమాధాన ప్రశ్నలు (10 మార్కులు)

**1. హక్కులను నిర్వచించి, హక్కుల వర్గీకరణను వివరించండి.**

జ. హక్కుల నిర్వచనాలు

1. "సమాజంచేత గుర్తించబడి, రాజ్యంచేత అమలులో ఉంచబడే అధికారాలే హక్కులు." – బోసాంకే
2. "సమాజ శ్రేయస్సుకు వ్యక్తుల ద్వారా కోరబడి, ప్రభుత్వం ద్వారా గుర్తించబడిన అధికారమే హక్కు." – టి.హెచ్. గ్రీన్


హక్కుల వర్గీకరణ

హక్కులను మూడు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి

1. సహజ హక్కులు 2. నైతిక హక్కులు 3. చట్టబద్ధమైన హక్కులు

చట్టబద్ధమైన హక్కులు తిరిగి మూడు రకాలు.

1. పౌర హక్కులు 2. రాజకీయ హక్కులు 3. ఆర్థిక హక్కులు




TSBIE

1. **సహజ హక్కులు:** మానవులు పుట్టుకతో అనుభవించే హక్కులే సహజ హక్కులు. నాగరిక సమాజం ఆవిర్భవించడానికి ముందే మానవులు ఈ హక్కులను అనుభవించారు. తర్వాత సమాజం, రాజ్యం వీటిని గుర్తించి గౌరవించాయి. మానవుడి స్వభావంలో సహజంగానే ఈ హక్కులు కలిసిపోయి ఉన్నాయి.

2. **నైతిక హక్కులు:** ఇవి మానవుల నైతిక సూత్రాల మీద ఆధారపడి రూపొందాయి. వ్యక్తులకు నైతికపరమైన అవగాహన కల్పించేందుకు ఈ హక్కులు ఇవ్వడమైనది. వీటిని ప్రజల అంతరాత్మకు సంబంధించినవిగా చెప్పవచ్చును. వీటికి చట్టపరమైన రక్షణలేదు. కాని సమాజం వీటిని బలపరుస్తుంది. వీటిని ఉల్లంఘిస్తే ప్రభుత్వం శిక్షించదు కాని సమాజం వెలివేస్తుంది.

3. **చట్టబద్ధమైన హక్కులు:** ఈ హక్కులు రాజ్యంచేత గుర్తించబడి, చట్టంచేత అమలు చేయబడతాయి. ఈ హక్కులకు న్యాయస్థానాల రక్షణ ఉంటుంది. ఈ హక్కులను ఉల్లంఘించిన వారిని రాజ్యం శిక్షిస్తుంది.

   ఈ హక్కులు కుల, మత, వర్గ భేదాలు లేకుండా అందరికి సమానంగా వర్తిస్తాయి. ఈ హక్కులను తిరిగి మూడు రకాలుగా వర్గీకరించవచ్చు.

   (i) పౌర హక్కులు (ii) రాజకీయ హక్కులు (iii) ఆర్థిక హక్కులు

(i) **పౌర హక్కులు:** పౌరులు తమ జీవితాన్ని సంతోషంగా కొనసాగించడానికి పౌరహక్కులు అవకాశాలను కల్పిస్తాయి. ఇది సమాజానికి అత్యంత ఆవశ్యకమైనవి. ఇవి లేనట్లయితే సామాజిక జీవనం అసాధ్యమవుతుంది. న్యాయశాఖ ఈ హక్కులను కాపాడుతుంది.

ఉదా: జీవించే హక్కు, మత హక్కు, ఆస్తి హక్కు, విద్యా హక్కు, కుటుంబ హక్కు, సమానత్వపు హక్కు మొదలైనవి.

(ii) **రాజకీయ హక్కులు:** పౌరులు రాజకీయాల్లో, ప్రభుత్వ వ్యవహారాల్లో పాల్గొనడానికి ఈ హక్కులు అవకాశాలను కల్పిస్తాయి. ఈ హక్కుల సద్వినియోగం పైననే ప్రజాస్వామ్య విజయం ఆధారపడి ఉంది. పౌరులు ప్రజాస్వామ్యంలో మాత్రమే ఈ హక్కులను సంపూర్ణంగా అనుభవిస్తారు.

ఉదా: ఎన్నికలలో పోటీ చేసే హక్కు, ప్రభుత్వ పదవులు చేపట్టే హక్కు, ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు మొదలైనవి.

(iii) **ఆర్థిక హక్కులు:** వ్యక్తులు బ్రతకడానికి చట్టబద్ధమైన మార్గాల ద్వారా సంపాదించుకోవడానికి ఈ హక్కులు అవకాశాన్ని కల్పిస్తాయి. ఈ హక్కులు పౌరులకు ఆర్థిక భద్రత కల్పిస్తాయి.

ఉదా: కనీస వేతనాన్ని పొందే హక్కు, పని హక్కు, విశ్రాంతి పొందే హక్కు, కార్మిక సంఘాలను ఏర్పాటు చేసుకునే హక్కు మొదలైనవి.

**2. హక్కుల పరిరక్షణలను వివరించండి.**

జ. రాజ్యం హక్కులను రక్షించినప్పుడే పౌరులు వాటిని స్వేచ్ఛగా అనుభవిస్తారు. ఈక్రింది పరిరక్షణలు హక్కులను రక్షిస్తాయి.

**హక్కుల పరిరక్షణలు**

1. **ప్రజాస్వామ్య పాలన:** ప్రజల హక్కులు రక్షించబడాలంటే ప్రజాస్వామ్య పాలన ఉండాలి. ప్రజాస్వామ్యం హక్కులకు చట్టబద్ధమైన రక్షణ కల్పిస్తుంది.
2. **లిఖిత రాజ్యాంగం:** ప్రజల హక్కులు రక్షించబడాలంటే రాజ్యాంగం లిఖితపూర్వకంగా వ్రాసుకోబడి ఉండాలి. ఇలా ఉన్నప్పుడే రాజ్యాంగం ప్రజల హక్కులకు హామీ ఇస్తుంది. ఇలా వ్రాసుకోబడి ఉండడంవల్ల పాలకులు చిన్న చిన్న కారణాలతో సవరించేందుకు వీలుండదు.
3. **ప్రాథమిక హక్కులను పొందుపరచడం:** రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులను పొందుపరచడం వల్ల ప్రభుత్వం వాటిని నిర్లక్ష్యం చేయకుండా చూడవచ్చు. ఇది ప్రజల హక్కులు రక్షించడానికి ఉపయోగపడుతుంది.
4. **అధికారాల విభజన:** అధికారాలు ప్రభుత్వంలోని మూడు శాఖల మధ్య విభజించబడినప్పుడే ప్రజల హక్కుల కాపాడబడతాయి. ఒక శాఖ నియంతృత్వాన్ని మరొక శాఖ నివారించగలుగుతుంది.
5. **అధికారాల వికేంద్రీకరణ:** అధికారాలు స్థానిక, ప్రాంతీయ, జాతీయ స్థాయిలలో వికేంద్రీకరించినప్పుడే పౌరుల హక్కులు రక్షించబడతాయి.
6. **సమన్యాయ పాలన:** చట్టాలు అందరికీ సమానంగా వర్తిస్తాయి. చట్టం ముందు అందరూ సమానులే. చట్టం ప్రజల మధ్య కుల, మత, ప్రాంత వర్గ భేదాలు చూపదు. కాబట్టి వ్యక్తుల హక్కులు రక్షించబడతాయి.

TSBIE

7. **స్వతంత్ర, నిష్పాక్షిక న్యాయశాఖ:** ప్రజల హక్కులు రక్షించబడాలంటే న్యాయశాఖ నిష్పాక్షికంగా, స్వతంత్రంగా ఉండాలి. న్యాయమూర్తులు నిర్భయంగా, స్వతంత్రంగా తీర్పులు ఇచ్చినప్పుడే హక్కులు రక్షించబడతాయి.

8. **స్వతంత్ర పత్రికలు:** పత్రికలు నిర్భయంగా, పక్షపాతం లేకుండా వార్తలను ప్రజలకు అందించగలిగినప్పుడే హక్కులు రక్షించబడతాయి. పత్రికా స్వాతంత్ర్యం అనేది హక్కుల పరిరక్షణలో ముఖ్య అంశంగా చెప్పవచ్చు.

9. **సాంఘి, ఆర్థిక సమానత్వాలు:** రాజ్యంలో సాంఘిక, ఆర్థిక సమానత్వాలు ఉన్నప్పుడే వ్యక్తులు తమ హక్కులను చక్కగా అనుభవించగలుగుతారు.

10. **నిరంతర అప్రమత్తత:** ప్రజలు ఎప్పటికప్పుడు ప్రభుత్వ విధానాలపట్ల అప్రమత్తంగా, జాగ్రత్తగా ఉండాలి. ప్రభుత్వ నిరంకుశత్వాన్ని ధైర్యంగా వ్యతిరేకించగలగాలి. ప్రజల్లో చైతన్యం ఉన్నప్పుడే హక్కులు రక్షించబడతాయి. ప్రజలు నిరంతరం జాగరూకతతో ఉండాలి.

❇ ❇ ❇ ❇ ❇

TSBIE

యూనిట్ 8

# ప్రజాస్వామ్యం

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. ప్రజాస్వామ్యాన్ని నిర్వచించండి.**

జ. (ఎ) "ప్రజలచేత, ప్రజలకొరకు, ప్రజలే నిర్వహించుకొనే ప్రభుత్వమే ప్రజాస్వామ్యం." – అబ్రహాం లింకన్.

(బి) "ఎవరు, ఎలా పరిపాలించాలో నిర్ణయించే మార్గమే ప్రజాస్వామ్యం." – మెకైవర్.

**2. పరోక్ష ప్రజాస్వామ్యం అంటే ఏమిటి?**

జ. (ఎ) పరోక్ష ప్రజాస్వామ్యాన్ని ప్రాతినిధ్య ప్రజాస్వామ్యం అనికూడా అంటారు.

(బి) ప్రభుత్వ పాలన ప్రజలచేత ఎన్నికైన ప్రజాప్రతినిధుల ద్వారా కొనసాగటాన్ని పరోక్ష ప్రజస్వామ్యం అంటారు.

**3. ప్రత్యక్ష ప్రజాస్వామ్యం అంటే ఏమిటి?**

జ. ప్రజలు ప్రత్యక్షంగా ప్రభుత్వ వ్యవహారాలలో పాల్గొనే ప్రభుత్వమే ప్రత్యక్ష ప్రజాస్వామ్యం. ప్రస్తుతం స్విట్జర్‌లాండ్‌లో కొన్ని మార్పులతో అమలులో ఉంది.

**4. పునరాయనం అంటే ఏమిటి?**

జ. ప్రజలు తాము ఎన్నుకొన్న ప్రజాప్రతినిధులు సంతృప్తికరంగా పనిచేయకపోతే వారిని వెనక్కి పిలవటాన్ని పునరాయనం అంటారు. అంటే తాము ఎన్నుకొన్న ప్రజాప్రతినిధులు అసమర్ధులు, అప్రయోజకులు అని భావిస్తే వారిని పదవి నుంచి తొలగిస్తారు. ఉదా – స్విట్జర్లాండ్

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. ప్రత్యక్ష ప్రజాస్వామ్యం అంటే ఏమిటి? ప్రత్యక్ష ప్రజాస్వామ్య సాధనాలు వివరించండి.**

జ. ప్రభుత్వ విధానాల నిర్ణయాలలో ప్రజలు ప్రత్యక్షంగా ప్రజా ప్రతినిధులతో సంబంధం లేకుండా పాల్గొనే ప్రభుత్వమే ప్రత్యక్ష ప్రజాస్వామ్యం. ప్రత్యక్ష ప్రజాస్వామ్యంలో ప్రాచీనకాలంలో గ్రీక్, రోమ్ దేశాలలోని నగర రాజ్యాలలో ఉండేది. ప్రస్తుతం స్విట్జర్‌లాండ్‌లో కొన్ని మార్పులతో అమలులో ఉంది.

1. **ప్రజాభిప్రాయ సేకరణ:** ఒక ప్రత్యేక అంశంమీదగాని లేదా జాతీయ ప్రాధాన్యమున్న అంశంమీద కాని ప్రభుత్వం ప్రజల అభిప్రాయాన్ని సేకరిస్తుంది. ఇవి రెండు రకాలు (1) నిర్బంధ ప్రజాభిప్రాయ సేకరణ, (2) ఐచ్ఛిక ప్రజాభిప్రాయ సేకరణ.

TSBIE

2. **ప్రజాభిప్రాయ నివేదన (చొరవ):** ప్రజల చొరవతో ఏదైన ఒక అంశంపై శాసనం చేయమని శాసనసభకు ప్రతిపాదిస్తే దానిని ప్రజాభిప్రాయ నివేదన అంటారు. ఇందులో ప్రజల చొరవతో లిఖితపూర్వకమైన ప్రతిపాదనలతో ప్రభుత్వంచేత శాసనాలు రూపొందించబడతాయి.
3. **పునరాయనము:** పునరాయనము అనేది ప్రత్యక్ష ప్రజాస్వామ్య పద్ధతిలో అతిముఖ్యమైన సాధనం. ఈ పద్ధతిలో ప్రజలు తాము ఎన్నుకొన్న ప్రజాప్రతినిధులు సంతృప్తికరంగా పనిచేయకపోతే వారిని వెనక్కు పిలిచే అవకాశం ఉంటుంది.
4. **ప్రజా నిర్ణయం:** ప్రజానిర్ణయం ప్రజాభిప్రాయ సేకరణకు దగ్గరగా ఉంటుంది. ప్రజానిర్ణయంలో కేవలం రాజకీయ ప్రాధాన్యతగల సమస్యలపై ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తారు. తద్వారా ప్రజల నిర్ణయంతో శాశ్వతమైన పరిష్కారం లభిస్తుంది. ఉదా: (1) సరిహద్దులు మార్చటం, (2) దేశాల విభజన. ప్రజా నిర్ణయంలో అతిముఖ్యమైన విషయం ఏమిటంటె ప్రజల నిర్ణయమే అంతిమ తీర్పు.

**2. ప్రజాస్వామ్యంలో ప్రజాభిప్రాయం పాత్ర ఏమిటి?**

జ. ప్రజాభిప్రాయం అనే పదాన్ని మొట్టమొదటిసారిగా 17వ శతాబ్దంల జాన్‌లాక్ ఉపయోగించాడు. రాజకీయ సంఘటనలు, ప్రభుత్వ విధానాలు, వివిధ సంఘటనలు, ప్రభుత్వ విధానాలు, వివిధ సంస్థలు, వ్యక్తులకు సంబంధించిన అంశాలపై ప్రజాభిప్రాయ సేకరణే ప్రజాభిప్రాయం. ప్రజాస్వామ్యంలో రాజకీయ అధికారానికి అంతిమంగా ప్రజలే మూలం కాబట్టి ప్రజాభిప్రాయానికి చాలా ప్రాముఖ్యత ఉంది.

వివిధ సమాచార మాధ్యమాల ద్వారా దేశంలో మెజారిటీ ప్రజలు పడుతున్న బాధలను తెలుసుకుని, వాటిని తొలగించటానికి రాజకీయ నాయకులు చర్యలు తీసుకోవలసి ఉంటుంది. ప్రజలు ప్రభుత్వ విధానాలను నిశిత పరిశీలన చేసి, ప్రజా వ్యతిరేక విధానాలను మార్చటానికి ప్రజాభిప్రాయం తోడ్పడుతుంది.

అనేక ప్రభుత్వాలు తమ విధానాలు ప్రజలపై ఏవిధంగా ప్రభావితం చేస్తున్నాయో సమాచార సాధనాల ద్వారా తెలుసుకుంటాయి. ప్రజాస్వామ్య సమాజంలో ప్రజాభిప్రాయం ప్రత్యేక పాత్రను పోషిస్తుంది. ప్రజాభిప్రాయానికి ప్రభుత్వం స్పందించి అవసరమైన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది.

TSBIE

## వ్యాసరూప సమాధాన ప్రశ్నలు (10 మార్కులు)

**1. ప్రజాస్వామ్యం అంటే ఏమిటి? ప్రజాస్వామ్య ప్రయోజనాలు, లోపాలు వివరించండి.**

జ. ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని ప్రఖ్యాతి పొందిన ప్రభుత్వంగా చెప్పవచ్చు. గ్రీకు భాషా పదాలైన 'డెమోస్' 'క్రెటియో' అనే పదాల కలయికగా ఆంగ్లభాషలో 'డెమోక్రసీ' అనేపదం పుట్టింది. 'డెమోస్' అంటే ప్రజలు, 'క్రెటియో' అనగా అధికారం అని అర్థం. కాబట్టి ప్రజాస్వామ్యం అంటే ప్రజల ప్రభుత్వం అని అర్థం. ప్రజాస్వామ్యాన్ని అబ్రహాం లింకన్, "ప్రజలచేత, ప్రజల కొరకు, ప్రజలే నిర్వహించే ప్రభుత్వమే ప్రజాస్వామ్యం"గా అభివర్ణించాడు.

**ప్రజాస్వామ్య ప్రయోజనాలు**

1. **సమర్థవంతమైన ప్రభుత్వం:** ప్రజాస్వామ్యంలో ప్రజా ప్రతినిధులు ప్రజల అభీష్టం మేరకు పరిపాలన నిర్వహిస్తారు. ప్రజా ప్రతినిధులు ప్రజలకు బాధ్యత వహిస్తు వారి సంక్షేమానికి సంబంధించిన శాసనాలను రూపొందిసా&్తరు. శాసనాల రూపకల్పనలో వ్యయ పరిమితులను, ఆర్థికపర సూత్రాలను పాటిస్తారు. ఈవిధంగా ప్రజాస్వామ్యాన్ని సమర్థవంతమైన ప్రభుత్వంగా చెప్పవచ్చు.
2. **వ్యక్తి స్వేచ్ఛకు రక్షణ:** ఒక్క ప్రజాస్వామ్య ప్రభుత్వంలోనే వ్యక్తుల వ్యక్తిగత స్వేచ్ఛకు హామీ ఉంటుంది. ప్రజస్వామ్యంలో

నివసించే ప్రజలు మాత్రమే నిజమైన స్వేచ్ఛను అనుభవిస్తారు. ప్రజల హక్కులు, స్వాతంత్ర్యం, స్వేచ్ఛ అనికూడా రాజ్యాంగంలో పొందుపరచబడి ఉంటాయి.

3. **రాజకీయ చైతన్యం:** ప్రజాస్వామ్యం ప్రజలకు రాజకీయ చైతన్య వేదిక అని చెప్పవచ్చు. ఎన్నికల ప్రచారం ప్రజలకు చైతన్యాన్ని అందిస్తుంది. ఎన్నికల సమయంలో పత్రికల ద్వారా, ప్రచారాల ద్వారా ప్రజలను చైతన్య పరుస్తారు.
4. **దేశభక్తిని పెంపొందిస్తుంది:** ప్రజాస్వామ్యం ప్రజల మధ్య దేశభక్తిని పెంపొందిస్తుంది. ప్రజాస్వామ్యంలో ప్రజలు తరచు ఎన్నికల్లో పాల్గొని ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడాన్ని బాధ్యతగా భావిస్తారు. రాజకీయ ప్రతినిధులు తమ విధులను నిర్వహించడంలో ప్రజలు తమవంతు సహకారం అందిస్తారు. దేశం సంక్షోభ పరిస్థితి ఎదుర్కొన్నప్పుడు ప్రజలు తమవంతు బాధ్యతను నిర్వహిస్తు సంయమనం పాటిస్తారు.
5. **విప్లవాన్ని నివారిస్తుంది:** ప్రజాస్వామ్యంలో ప్రజలందరికి తమ అభిప్రాయాలను విన్నవించుకొనే, పంచుకొనే అవకాశం ఉంది. కాబట్టి విప్లవం అనే ప్రసక్తేరాదు. ఒకవేళ ప్రభుత్వాన్ని మార్చాల్సి వస్తే ఓటు హక్కు ద్వారా మాత్రమే మారుస్తారు.

**ప్రజాస్వామ్యం - లోపాలు**

1. **వ్యయంతో కూడుకున్న ప్రభుత్వం:** ప్రజాస్వామ్యం చాలా ఖర్చుతో కూడుకున్న ప్రభుత్వం. ఎన్నికల కోసం ప్రభుత్వం విపరీతంగా ధనం వెచ్చిస్తారు. శాసన సభలను నడపటానికి, కేంద్ర-రాష్ట్ర శాసన సభా సమావేశాల కోసం చాలా ఖర్చు చేయాల్సి వస్తుంది.
2. **అల్ప సంఖ్యాక ప్రభుత్వం:** ప్రజాస్వామ్యం అంటే అత్యధిక సంఖ్యాకుల మద్ధతు గల ప్రభుత్వం అని అంటారు. కాని వాస్తవంగా ప్రజలు పెద్ద సంఖ్యలో వారి ఓటుహక్కును వినియోగించుకోరు. చాలా దేశాల్లో ఎన్నికల్లో ఎవరికి ఎక్కువ ఓట్లు వస్తే వారే ఎన్నికవుతారు. ఓట్ల శాతంతో సంబంధం లేదు. అంతేకాకుండా తిరస్కరించిన వారితో కూడా సంబంధం లేదు. ఈ లెక్క ప్రకారం అధికారంలోకి వచ్చిన పార్టీకి వచ్చిన ఓట్లు వ్యతిరేకించిన వారికంటె తక్కువ ఉంటాయి. కాబట్టి ప్రజాస్వామ్యం అధిక సంఖ్యాకుల ప్రభుత్వం అనడం సరికాదు.
3. **బలహీనమైన అస్థిర ప్రభుత్వం:** ప్రజాస్వామ్యం ఆచరణలో బలహీనమైన అస్థిర ప్రభుత్వం అని చెప్పవచ్చు. ఏ దేశంలోనైతే బహుళ పార్టీ వ్యవస్థ ఉంటుందో అక్కడ ప్రభుత్వాలు తరచుగా మారుతుంటాయి. ఉదా: భారతదేశంలో 1977-79, 1989-91, 1996-99 వరకు సంకీర్ణ ప్రభుత్వాల వల్ల దేశంలో అస్థిర ప్రభుత్వాలు ఏర్పడినాయి.
4. **నిర్ణయాలు తీసుకోవడంలో జాప్యం:** ప్రజాస్వామ్యంలో నిర్ణయాలు తీసుకోవడంలో జాప్యం వల్ల ప్రమాదకర పరిస్థితులు తలెత్తుతాయి. ప్రజాస్వామ్యంలో త్వరితగతిన నిర్ణయాలు తీసుకోవడం సాధ్యకాదు. శాసనసభా వ్యవహారాలు, ప్రతిపక్ష పార్టీలు, సంకీర్ణ ప్రభుత్వాలు మొ॥ విధానాల నిర్ణయంలో జోక్యం చేసుకోవడం వల్ల నిర్ణయాలు తీసుకోవడంలో ఆలస్యం కావచ్చు.
5. **సంస్కృతికి, విజ్ఞానానికి, నాగరికతకు నిరోధకం:** ప్రజాస్వామ్యం సంస్కృతికి, విజ్ఞానానికి, నాగరికతకు నిరోధకంగా పనిచేస్తుంది. కళలు, సంస్కృతి నాగరికతలలో శ్రద్ధ చూపదు. ప్రజాస్వామ్యంలో మేధావులు సాధారణంగా ఎన్నికలకు దూరంగా ఉంటారు. ఎన్నికలలో ధన ప్రభావం అధికంగా ఉండడం దీనికి కారణంగా భావిస్తారు.

**2. ప్రజాస్వామ్య విజయానికి అవసరమైన నిబంధనలను వివరించండి.**

జ. అన్ని ప్రభుత్వాలలో ప్రజాస్వామ్య ప్రభుత్వం అతిముఖ్యమైనది. ప్రజాస్వామ్యం అంటే ప్రజల ప్రభుత్వం అని

TSBIE

అర్థం. ప్రజాస్వామ్యం విజయవంతం కావాలంటే తప్పనిసరిగా కొన్ని అనుకూల పరిస్థితులుండాలి. ప్రజాస్వామ్యం కొన్ని దేశాల్లో విజయం పొంది, మరికొన్ని దేశాల్లో అపజయం పొందింది.

**ప్రజాస్వామ్య విజయానికి కావలసిన పరిస్థితులు**

1. **నిష్పక్షపాతమైన, స్వతంత్ర పత్రికలు:** నిష్పక్షపాతమైన పత్రికలు ప్రజాస్వామ్యం విజయవంతం కావడానికి అతిముఖ్యమైన సాధనం. పత్రికలు ప్రభుత్వం రూపొందించిన అనేక విధానాలపైన నిష్పక్షపాతమైన విమర్శను సహేతుకమైన విమర్శలను చేస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తాయి. పత్రికలు ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబిస్తాయి. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య అనుసంధానంగా పత్రికలు పనిచేస్తాయి. రాజ్యాంగ వ్యతిరేకమైన, ప్రజావ్యతిరేకమైన విధానాలపై ప్రజలను అప్రమత్తం చేస్తాయి.
2. **లిఖిత రాజ్యాంగం:** ప్రజాస్వామ్య విజయానికి లిఖిత రాజ్యాంగం కూడా అతిముఖ్యమైన సాధనం. ఎందుకంటె లిఖిత రాజ్యాంగం పౌరులకు హక్కుల గురించి, విధుల గురించి అవగాహన కలిగిస్తుంది.
3. **ప్రజాస్వామ్యంపై కోరిక:** ప్రజలలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలనే కోరిక ప్రజాస్వామ్యం విజయవంతం కావడానికి తోడ్పడుతుంది.
4. **నిరంతర అప్రమత్తత:** ప్రజల నిరంతర అప్రమత్తతే ప్రజాస్వామ్య విజయానికి ముఖ్యమైన సాధనం. ప్రజలు, రాజకీయ పార్టీలు, ప్రభుత్వ కార్యకలాపాలను గమనిస్తూ అప్రమత్తతో వ్యవహరించాలి. ప్రజల నిరంతర అప్రమత్తతను మించింది ఏదీలాదు. ప్రజలు వారి హక్కులను విధులను కాపాడుకోవడంలో మేల్కొని ఉండాలి.
5. **స్వతంత్ర్య న్యాయశాఖ:** నిష్పక్షపాతమైన స్వతంత్ర్య న్యాయశాఖ ప్రజాస్వామ్య విజయానికి అతిముఖ్యమైనది. న్యాయశాఖ ప్రజలకు ధైర్యాన్ని, నమ్మకాన్ని అందించడంలఓ అతిముఖ్యమైన పాత్రను పోషిస్తుంది. ప్రజల ప్రాథమిక హక్కులకు హామీ ఇస్తుంది.
6. **బలమైన ప్రతిపక్షం:** ప్రజాస్వామ్యం విజయవంతం కావాలంటే బలమైన ప్రతిపక్షం అవసరం. ప్రభుత్వం చేసే విధానాలను నిరంతరం పరిశీలిస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తుంది. బలమైన ప్రతిపక్షం ప్రభుత్వాన్ని సరైన మార్గంలో పనిచేసేలా చేస్తుంది. ప్రజా వ్యతిరేక విధానాలను ఖండిస్తుంది.
7. **క్రమం తప్పకుండా జరిగే ఎన్నికలు:** క్రమంతప్పకుండ, నిర్ణీత కాలానికి జరిగే ఎన్నికలు ప్రజాస్వామ్యంపై నమ్మకాన్ని పెంచుతాయి. ఎన్నికలు అధికారంలో ఉన్న పార్టీ పనితీరుపై తీర్పుగా వ్యవహరిస్తాయి. స్వేచ్ఛా వాతావరణంలో జరిగే ఎన్నికలు ప్రజస్వామ్య విజయానికి సహకరిస్తాయి.
8. **మెరుగైన విద్యావ్యవస్థ:** ప్రజాస్వామ్య విజయంలో విద్యా వ్యవస్థ చాలా ప్రభావాన్ని చూపుతుంది. ఇది ప్రజలను నిరంతరం అప్రమత్తం చేసే మేధావులను అందిస్తుంది. ఓటువేసే హక్కును వినియోగించుకునేలా చేయడంలో పౌరులను చైతన్యపరుస్తుంది.
9. **స్థానిక ప్రభుత్వాల చురుకైన పాత్ర:** ప్రజాస్వామ్యంలో స్థానిక ప్రభుత్వాలు చురుకైన పాత్రను పోషిస్తాయి. ఇవి ప్రజలకు రాజకీయ భాగస్వామ్యాన్ని కలిగిస్తాయి. కాబట్టి ప్రజాస్వామ్యం విజయవంతం కావాలంటే ఖచ్చితంగా స్థానిక ప్రభుత్వాలను ప్రోత్సహించాలి.
10. **అధికార వికేంద్రీకరణ:** ప్రజాస్వామ్య విజయానికి అధికారాల వికేంద్రీకరణ తప్పనిసరి. ప్రజాస్వామ్య ప్రభుత్వంలో కేంద్ర, రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాలు అధికారాలు పంచుకొని పరిపాలిస్తాయి. కాబట్టి నియంతృత్వ ప్రభుత్వం ఏర్పడటానికి అవకాశం లేదు.

❋ ❋ ❋ ❋ ❋

TSBIE

యూనిట్ 9

# లౌకికవాదం

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. ఏదైనా ఒక లౌకికవాద నిర్వచనం తెలపండి.**

జ. లౌకికవాద నిర్వచనాలు

జి.జె. హక్‌మెన్ – "లౌకికవాదం అనేది ఒక రకమైన జీవితాన్ని సూచిస్తుంది. అది దేవుడు, మత విశ్వాసాలకు భిన్నంగా ఉంటుంది."

జి.జె. వోల్యోక్ – "లౌకికవాదం అంటే మత విశ్వాసాలను విమర్శించడం, తిరస్కరించడం కాదు. మతంతో సంబంధంలేని ఒకానొక వ్యవస్థను ప్రోత్సహించటం."

**2. మతరాజ్యం అంటే ఏమిటి?**

జ. మతరాజ్య భావన అతిపురాతనమైన ప్రభుత్వ రూపం. మతరాజ్యంలో రాజకీయాలు మతం మిళితమై ఉంటాయి. మతం రాజకీయాలను శాసిస్తుంది. మతపరమైన చట్టాలే, ఆ దేశపు పాలనా చట్టాలుగా అమలవుతాయి. ఇలాంటి రాజ్యాలలో ఒకే మతం ప్రబలంగా ఉంటుంది. నేడు కొన్ని దేశాలు మాత్రమే మతరాజ్యాలుగా కొనసాగుతున్నాయి. ఉదా: సౌదీ అరేబియా

**3. లౌకికరాజ్యం రెండు లక్షణాలను తెలపండి.**

జ. లౌకికరాజ్యం లక్షణాలు

1. రాజ్యానికి అధికారమతం ఉండదు.
2. రాజ్యం మత వ్యవహారాలలో తటస్థంగా ఉంటుంది.

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. లౌకికరాజ్యం ముఖ్య లక్షణాలు ఏమిటి?**

జ. **లౌకిక రాజ్య ముఖ్య లక్షణాలు**

1. లౌకిక రాజ్యం అధికార మతం ఉండదు.
2. రాజ్యంలోని అన్ని ముఖ్య వ్యవహారాలలో లౌకికవాదం చురుకుగా అమలులో ఉంటుంది.

TSBIE

3. ప్రతి పౌరుడికి మతస్వేచ్ఛ సంపూర్ణంగా ఉంటుంది. నచ్చిన మతాన్ని స్వీకరించడానికి, వదిలి వేయడానికి స్వేచ్ఛ ఉంటుంది.
4. మతం పేరుతో పన్నులు విధించటం, వసూలు చేయడం ఉండదు.
5. లౌకికరాజ్యం ఒక మతభ్రష్ట రాజ్యంకాదు. మత విషయంలో తటస్థంగా ఉంటుంది.

**2. భారతదేశ లౌకికవాదం అంటే ఏమిటి?**

జ. లౌకికవాదం అనే పదం ఉపయోగించడంలో భారతదేశ విధానం, పాశ్చాత్య దేశాలలో ఉపయోగించిన దానికి భిన్నమైంది. భారతదేశంలో సాంస్కృతిక సహజీవనం కొత్త విషయంకాదు. ఇది చాలా కాలంనుంచి భారతదేశంలో ఉంది. ఇది మధ్యయుగ ప్రారంభంలో ముస్లిం పాలన నుంచి ప్రారంభమైనంది. బ్రిటష్ వారి పాలనతో క్రైస్తవమతం కూడా ఈ దేశంలోకి ప్రవేశించింది. బ్రిటిష్ ప్రభుత్వ పాలన భారతదేశంలో అనేక విద్యా సంస్కరణలు ప్రారంభానికి, శాస్త్ర విజ్ఞాన ప్రాముఖ్యత కల్పించినప్పటికీ, రెండు ప్రధాన మతాలైన హిందువులు, ముస్లింలు మధ్య మతపరమైన విషబీజాలు నాటింది. చట్టసభలలో ముస్లింలకు ప్రత్యేక స్థానాలు కేటాయించి, మత ప్రాతిపదికపై భారతీయుల మధ్య అంతరాలు సృష్టించింది.

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చాక, భారత రాజ్యాంగం లౌకికవాదాన్ని భారత గణతంత్ర వ్యవస్థకు ప్రధాన ఆలంబనగా పేర్కొంది. దాని ప్రకారం భారత రాజ్యాంగం, భారతదేశాన్ని లౌకికరాజ్యంగా ప్రకటించి, చట్ట నిర్మాణం, దాని అమలు, రాజ్యపాలనకు సంబంధించిన వ్యవహారాలలో ప్రభుత్వం ఏ మతాన్ని అనుసరించదని ప్రకటించింది. భారతదేశంలో రాజ్యం మతానుకూలమైనది కాదు, మత వ్యతిరేకమైనది కాదు. కాబట్టి భారత రాజ్యాంగం ప్రకారం భారతదేశంలో లౌకికవాదానికి ఎంతో ప్రాధాన్యత ఉంది.

❊ ❊ ❊ ❊ ❊

TSBIE

యూనిట్ **10**

# రాజ్యాంగం

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. రాజ్యాంగం అంటే ఏమిటి?**

జ. "మౌలిక రాజకీయ వ్యవస్థల నిర్మాణాన్ని తెలిపే నియమాల సముదాయమే రాజ్యాంగం." – ఎస్.ఇ. ఫైనర్

"రాజ్యంలో అత్యున్నతమైన పదవులతో సహా అన్నింటిని క్రమబద్ధంగా ఏర్పాటు చేయునదే రాజ్యాంగం." – అరిస్టాటిల్

**2. సరళ రాజ్యాంగం అంటే ఏమిటి?**

జ. సరళ రాజ్యాంగంలోని అంశాలను సులభంగా సవరించవచ్చు. రాజ్యాంగాన్ని సవరించడానికి ప్రత్యేక పద్ధతి అవసరం లేదు. సాధారణ చట్టాల లాగా రాజ్యాంగాన్ని కూడా సులభంగా సవరించవచ్చు.

**3. దృఢ రాజ్యాంగం అంటే ఏమిటి?**

జ. రాజ్యాంగాన్ని సవరించడానికి ప్రత్యేక పద్ధతిని అనుసరించినట్లయితే దానిని దృఢ రాజ్యాంగం అంటారు. దృఢ రాజ్యాంగాన్ని సాధారణ శాసనాలను సవరించినట్టు సవరించలేము. దానికి ఒక ప్రత్యేక పద్ధతి అవసరం అవుతుంది. అమెరికా దృఢ రాజ్యాంగానికి చక్కని ఉదాహరణ.

**4. రాజ్యాంగ ప్రవేశిక అంటే ఏమిటి?**

జ. ప్రతి రాజ్యాంగానికి ఒక ప్రవేశిక ఉంటుంది. ప్రవేశిక అనేది రాజ్యాంగ లక్షణాలలో ముఖ్యమైనది. ప్రవేశిక రాజ్యాంగానికి ఆత్మ వంటిది.

ప్రవేశిక రాజ్యాంగం లక్ష్యాలను, ఆశయాలను, ఆకాంక్షలను తెలుపుతుంది.

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. లిఖిత రాజ్యాంగం ప్రయోజనాలు, లోపాలు ఏవి?**

జ. ప్రభుత్వానికి సంబంధించిన అనేక నియమ, నిబంధనలు లిఖితరూపంలో వ్రాయబడి ఉంటే దానిని లిఖిత రాజ్యాంగం అంటారు.

లిఖిత రాజ్యాంగాన్ని రాజ్యాంగ పరిషత్ రూపొందిస్తుంది.

అమెరికా, భారత రాజ్యాంగాలను లిఖిత రాజ్యాంగాలకు ఉదాహరణగా చెప్పవచ్చు.

**ప్రయోజనాలు**

1. లిఖిత రాజ్యాంగం చాలా సులభతరమైనది. స్పష్టంగా ఉంటుంది. గందరగోళం ఉండదు.

TSBIE

2. లిఖిత రూపంలో ఉండడం వల్ల రాజకీయ సుస్థిరత ఉంటుంది.
3. పౌరుల ప్రాథమిక హక్కులను కాపాడుతుంది.
4. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఉంటుంది.
5. స్వతంత్ర న్యాయవ్యవస్థను కాపాడుతుంది.

**లోపాలు**

1. రాజ్యాంగం లిఖిత రూపంలో కచ్చితంగా ఉండడం వల్ల అభివృద్ధికి ఆటంకంగా మారవచ్చు.
2. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సవరించే అవకాశం తక్కువ.
3. ప్రభుత్వాంగాల మధ్య గొడవలకు వీలుంటుంది.

**2. అలిఖిత రాజ్యాంగం ప్రయోజనాలు, లోపాలను తెలపండి.**

జ. ప్రభుత్వానికి సంబంధించిన నియమ, నిబంధనలు రాతరూపంలో పొందుపరచని రాజ్యాంగాన్ని అలిఖిత రాజ్యాంగం అంటారు. ఇవి ప్రచార, సాంప్రదాయాల రూపంలో శాసనాలు ఉంటాయి.

బ్రిటన్ అలిఖిత రాజ్యాంగానికి చక్కని ఉదాహరణ.

**ప్రయోజనాలు**

1. అలిఖిత రాజ్యాంగాన్ని ప్రజల అవసరాలకు అనుగుణంగా మార్పులు చేయవచ్చు.
2. అలిఖిత రాజ్యాంగంలో విప్లవాలు, గొడవలకు అవకాశం ఉండదు.
5. రాజకీయ వ్యవస్థను ఉత్తమమైనదిగా తీర్చిదిద్దవచ్చు.

**లోపాలు**

1. తరచుగా మార్పు చేయడానికి అవకాశం ఉన్నందు వల్ల స్థిరత్వం ఉండదు.
2. ప్రజల స్వచ్ఛకు, హక్కులకు రక్షణ ఉండదు.
3. ప్రజల స్వేచ్ఛకు, హక్కులకు రక్షణ ఉండదు.
4. ఇది కేవలం లాంఛనప్రాయమైనది.

**3. లిఖిత, అలిఖిత రాజ్యాంగాల మధ్య తేడాలను తెలపండి.**

జ.

| లిఖిత రాజ్యాంగం | అలిఖిత రాజ్యాంగం |
|---|---|
| 1. ప్రభుత్వానికి సంబంధించిన అనేక నియమ, నిబంధనలు లిఖితరూపంలో వ్రాయబడి ఉంటాయి. | 1. ప్రభుత్వానికి సంబంధించిన నియమనిబంధనలు రాతరూపంలో పొందుపరచబడి ఉండవు. |
| 2. శాసనాలు రాతప్రతులలో రాయబడి ఉంటాయి. | 2. ఆచార, సాంప్రదాయాల రూపంలో శాసనాలు ఉంటాయి. |
| 3. లిఖిత రాజ్యాంగాన్ని నిర్దిష్ట సమయంలో ప్రత్యేకంగా ఏర్పాటైన శాసనసభ రూపొందిస్తుంది. | 3. ఇందులోని అంశాలు నిర్దిష్ట కాలంలో రూపొందించినవి కావు. అవి కాలానుగుణంగా శాసనాల రూపంలో అమల్లోకి వస్తాయి. |
| 4. ఈ రాజ్యాంగం సులభంగా సవరించడానికి అవకాశం ఉండదు. | 4. ఈ రాజ్యాంగం సులభంగా సవరించడానికి అవకాశం ఉంటుంది. |
| 5. సమాఖ్య ప్రభుత్వాలకు అనువైనది. | 5. సమాఖ్య ప్రభుత్వాలకు అనువైనది కాదు. |
| 6. దృఢత్వాన్ని కలిగివుంటుంది. | 6. అలిఖిత రాజ్యాంగం సరళమైనది. |

TSBIE

యూనిట్ **11**

# ప్రభుత్వాంగాలు

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. ప్రభుత్వాంగాలు ఎన్ని? అవి ఏవి?**

జ. ఆధునిక ప్రభుత్వాలు అన్ని 'మూడు' అంగాలతో పనిచేస్తున్నాయి. అవి

1. శాసనసశాఖ 2. కార్యనిర్వాహకశాఖ 3. న్యాయశాఖ

**2. అధికార పృథక్కరణ సిద్ధాంతం అంటే ఏమిటి?**

జ. ఫ్రెంచ్ రాజనీతి తత్త్వవేత్త 'మాంటెస్క్యూ' అధికార పృథక్కరణ సిద్ధాంతాన్ని (అధికారాల ఏర్పాటు సిద్ధాంతం) తాను రాసిన "స్పిరిట్ ఆఫ్ లాస్" (1748)లో వివరించాడు. శాసన, కార్యనిర్వాహక అధికారాలు రెండు ఒకే వ్యక్తి చేతిలో ఉంచినట్లయితే స్వేచ్ఛ అంతరిస్తుందని, వీటి అధికారాల మధ్య పరస్పర సంబంధాలు ఉండాలని వివరించాడు.

**3. బహుళ కార్యనిర్వాహకవర్గం అంటే ఏమిటి?**

జ. కార్యనిర్వాహక వర్గ రకాలలో 'బహుళ సభ్య కార్యనిర్వాహకవర్గం' కూడా ఒకటి. బహుళ సభ్య కార్యనిర్వాహక వర్గంలో 'అధికారం అనేకమంది చేతుల్లో ఉంటుంది'. ఉదాహరణకు భారతదేశంలోని మంత్రిమండలి, స్విట్జర్లాండ్‌లోని ఫెడరల్ కౌన్సిల్.

**4. ద్విశాసనసభ అంటే ఏమిటి?**

జ. శాసనసభ నిర్మాణం రెండు సభలతో కూడుకొని ఉంటే దానిని 'ద్విశాసన సభ' అంటారు. ద్విసభా విధానంలో ఎగువ సభ, దిగువ సభలతో కలిసి శాసన సభ ఏర్పడుతుంది. అనేక దేశాలలో శాసన సభలు ద్విశాసన సభలుగా ఉన్నాయి.

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. శాసనసభల ప్రాముఖ్యం తగ్గుదలకు గల కారణాలు వివరించండి.**

జ. ఆధునిక కాలంలో శాసన సభల ప్రాముఖ్యం క్రమంగా తగ్గిపోతుంది. దీనికి అనేక కారణాలు ఉన్నాయి. అవి

1. కార్యనిర్వాహకశాఖ క్రమంగా అనేక అధికారాలను సంతరించుకుంటుంది.
2. సాంకేతిక అభివృద్ధి, కొత్త విషయాలు ప్రభుత్వ విధానాలలో చోటు చేసుకోవడంతో వాటిని అర్థం చేసుకునే సామర్థ్యం శాసనసభలకు పూర్తిస్థాయిలో లేకపోవడం.

TSBIE

3. నియోజిత శాసనం (శాసనసభ ఒక చట్టాన్ని స్థూలంగా ఆమోదించి, దానికి సంబంధించిన వివరాలను భర్తీ చేయడానికి కార్యనిర్వాహకశాఖకు ఇచ్చే అధికారం).
4. బలమైన ప్రతిపక్షం లేకపోవడం.
5. పార్లమెంటు సమావేశాల కాలం తగ్గిపోవడం.
6. అధికార పక్షం బాధ్యతారహితంగా ప్రవర్తించడం, మొదలైనవి.

**2. న్యాయ సమీక్షాధికారాన్ని చర్చించండి.**

జ. శాసనసభలు చేసిన చట్టాలను, రాజ్యాంగబద్ధంగా ఉన్నాయా లేదా అని సమీక్ష చేసే అధికారమే 'న్యాయ సమీక్షాధికారం'. రాజ్యాంగ వ్యతిరేకమైన చర్యలను లేదా నిర్ణయాలను విచారించి, అవి రాజ్యాంగంలో పేర్కొన్నట్లు లేకపోతే వాటిని రద్దు చేసే అధికారం న్యాయస్థానాలకు ఉంటుంది. శాసనశాఖ చేసే చట్టాలకు మాత్రమే న్యాయ సమీక్షాధికారం పరిమితం కాదు, కార్యనిర్వాహక అమలు చేసే చర్యలకు కూడా వర్తిస్తుంది.

న్యాయసమీక్ష అనే భావన అమెరికాలో ఆవిర్భవించింది. 1803 సం॥లో 'మార్‌బరీ వర్సెస్ మాడిసన్' కేసు విషయంలో, అప్పటి అమెరికా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి శాసనసభ చేసిన చట్టం రాజ్యాంగం మౌళిక స్వరూపానికి విరుద్ధంగా ఉన్నందువల్ల అవి చెల్లవని చారిత్రాత్మక తీర్పునిచ్చాడు. అనంతరం పలుదేశాల న్యాయస్థానాలు ఈ న్యాయ సమీక్షాధికారాన్ని ఉపయోగిస్తున్నాయి.

TSBIE

## వ్యాసరూప సమాధాన ప్రశ్నలు (10 మార్కులు)

**1. శాసనశాఖ నిర్మాణాన్ని వివరిస్తూ, దాని విధులను తెలపండి.**

జ. ప్రభుత్వాంగాలలో శాసనశాఖ అత్యంత ప్రాముఖ్యం కలిగివుంది. ప్రజాస్వామ్య దేశాలలో శాసనసభలు సమాలోచనలకు, చర్చలకు, వివిధ అభిప్రాయాలకు సమతౌల్యం కల్పిస్తాయి. అయితే శాసనసభల నిర్మాణం అన్ని దేశాలలో ఒకే విధంగా లేదు. కొన్ని దేశాలలో ఏక శాసనసభా పద్ధతి, మరికొన్ని దేశాలలో శాసనసభలు ద్విసభలుగా ఉన్నాయి. శాసనసభ విధులను కింది విధంగా వివరించవచ్చు. అవి

1. **శాసన నిర్మాణం:** శాసన నిర్మాణం శాసనసభ ప్రాథమిక విధి. ప్రజల కోరికలను గుర్తించి, వాటికి అనుగుణంగా శాసనాలు చేయడం, కొత్త చట్టాలను చేయడానికి, కాలదోషం పట్టిన చట్టాలను మార్చడానికి, రద్దుచేయడానికి అధికారం ఉంది. అంతేకాకుండా సమకాలీన అంశాలపైన చర్చలు చేయడం, సమాలోచనలు జరపడం చేస్తుంది.
2. **న్యాయ సంబంధ విధులు:** శాసన సభలు ముఖ్యంగా ఎగువ సభలు న్యాయపరమైన విధులు కూడా నిర్వహిస్తాయి. ఇంగ్లాండ్‌లో ఎగువ సభ (హౌస్ ఆఫ్ లార్డ్స్) అత్యున్నత న్యాయస్థానంగా పనిచేస్తుంది. అమెరికా, ఇండియాలలో రాష్ట్రపతి, ఉన్నత న్యాయస్థానాల న్యాయమూర్తులపై వచ్చే అభియోగాలను జాతీయ శాసనసభలు విచారిస్తాయి. సభా హక్కులు అతిక్రమించినవారిని దండించడానికి శాసనసభలకు అధికారం ఉంది.
3. **కార్యనిర్వాహక వర్గంపై నియంత్రణ:** పార్లమెంటరీ ప్రభుత్వ విధానంలో మంత్రిమండలి, శాసన సభకు బాధ్యత వహిస్తుంది. దేశంలో తలెత్తే సమస్యల గురించి, వాటి పరిష్కారాల గురించి వివిధ తీర్మానాలు, ప్రశ్నోత్తరాల సమయం ద్వారా మంత్రివర్గంపై శాసనసభ అజమాయిషీ చేస్తుంది. అవసరమైతే ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడుతుంది.
4. **ఆర్థిక సంబంధ విధులు:** ప్రజాస్వామ్య దేశాలలో శాసనసభలకు ఉండే ఆర్థికపరమైన విధులు అతిప్రాముఖ్యమైనవి. శాసనసభ ఆదాయవ్యయాలను 'బడ్జెట్' రూపంలో ప్రవేశపెట్టి ఆమోదిస్తుంది. ప్రభుత్వం శాసనసభ అనుమతి లేకుండా కొత్త పన్నులను విధించడం, పన్నులను రద్దు చేయరాదు.

5. **రాజ్యాంగ విధులు:** సాధారణ శాసనాలు చేయడమే కాకుండా శాసన సభలకు రాజ్యాంగాన్ని మార్చే అధికారం ఉంటుంది. సమకాలీన పరిస్థితులకు అనుగుణంగా రాజ్యాంగంలో అవసరమైన మార్పులు చేయడానికి శాసన సభలకు అధికారం ఉంది.

6. **ఇతర విధులు:** పై విధులతోపాటు శాసన సభలకు మరికొన్ని ఇతర విధులు ఉన్నాయి. అవి
   1. ప్రభుత్వం ప్రకటించే 'ఆర్డినెన్స్'లను ఆమోదించడం లేదా తిరస్కరించడం.
   2. సభాధ్యక్షులను ఎన్నుకోవడం.
   3. ప్రభుత్వ వ్యవహారాలను దర్యాప్తు చేయడం.
   4. వివిధ కమిటీలను నియమించడం.
   5. సభా కార్యక్రమాలకు సంబంధించిన నియమాలను రూపొందించడం మొదలైనవి.

**2. న్యాయశాఖను వివరించి, దాని విధులను చర్చించండి.**

జ. **న్యాయశాఖ:** న్యాయశాఖ నిర్మాణం అన్ని దేశాలలో ఒకే విధంగా లేదు. ఇంగ్లాండ్‌లో ఎగువ సభ (హౌస్ ఆఫ్ లార్డ్స్) అత్యున్నత న్యాయశాఖ. అదే స్విట్జర్లాండ్‌లో న్యాయమూర్తులను ప్రజలే ఎన్నుకుంటారు. ఇండియాలో న్యాయమూర్తులను రాష్ట్రపతి నియమిస్తాడు. అమెరికాలో అధ్యక్షుడు నియమిస్తాడు. ఈ నియామకాన్ని సెనేట్ (ఎగువ సభ) ఆమోదించాల్సి ఉంటుంది. న్యాయపాలన ప్రజాస్వామ్యానికి పునాది న్యాయశాఖ విధులు కింది విధంగా చర్చించవచ్చు.

1. **న్యాయపాలన:** ప్రజల మధ్య తలెత్తే వివాదాలు, ప్రజలు, ప్రభుత్వాల మధ్య తలెత్తే వివాదాలను పరిశీలించి పరిష్కరిస్తుంది. అలాగే నేరాలను విచారించి నేరస్తులకు తగిన శిక్షలు విధిస్తుంది.
2. **పౌర హక్కుల పరిరక్షణ:** రాజ్యాంగం ద్వారా పౌరులకు లభించిన ప్రాథమిక హక్కులను న్యాయస్థానాలు కాపాడతాయి. పౌరుల హక్కులకు భంగం కలిగినప్పుడు పౌరుడు న్యాయస్థానాలను ఆశ్రయిస్తే న్యాయస్థానాలు 'ప్రత్యేక ఆజ్ఞ'లను (హెబియస్ కార్పస్) మాండమస్, కోవారెంటో, సెర్షియెరరీ మొదలైనవి) జారీచేసి, పౌరుడు కోల్పోయిన హక్కులను తిరిగి పొందేటట్లు చేస్తాయి.
3. **రాజ్యాంగ రక్షణ:** ప్రజాస్వామ్య దేశాలలో న్యాయశాఖ రాజ్యాంగానికి సంరక్షణ కర్త. శాసన, కార్యనిర్వాహక శాఖలు తమ విధుల నిర్వహణలో రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరిస్తే, అవి రాజ్యాంగ విరుద్ధమైనవి, చెల్లవని ప్రకటిస్తుంది. ఇందులో భాగంగా రాజ్యాంగాన్ని వ్యాఖ్యానిస్తుంది.
4. **సమాఖ్య సమతుల్య రక్షణ:** సమాఖ్య రాజ్యాలలో న్యాయశాఖ కీలక పాత్ర పోషిస్తుంది. కేంద్ర-రాష్ట్రాల మధ్య తలెత్తే వివాదాలను పరిష్కరిస్తుంది. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగం విధించిన పరిధులను అతిక్రమించకుండా చూస్తుంది.
5. **రాష్ట్రపతికి సలహాలు:** కొన్ని రాజ్యాలలో ఉన్నత న్యాయస్థానాలు, రాజ్యాధినేత కోరితే న్యాయ సలహాను అందజేస్తుంది. ఉదాహరణకు ఇండియాలో రాష్ట్రపతి సుప్రీంకోర్టు సలహాను కోరవచ్చు.
6. **అప్పీళ్ళ విచారణ:** ఉన్నత న్యాయస్థానం కింది కోర్టుల తీర్పులపై అప్పీళ్ళు చేసుకుంటే, విచారించి, తీర్పులను ఇస్తుంది. కింది న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పులను కొట్టివేయవచ్చు లేదా అదే తీర్పును ఖరారు చేయవచ్చు.
7. **రికార్డుల భద్రత:** విచారణకు వచ్చిన కేసులను విచారించి, ఇచ్చిన తీర్పులను న్యాయస్థానం భద్రపరుస్తుంది. ఇవి వివిధ కేసుల పరిష్కారంలో న్యాయవాదులకు, న్యాయమూర్తులకు ఉపయోగపడతాయి.
8. **రాజ్యాధినేతగా వ్యవహరించడం:** కొన్ని ప్రత్యేక సందర్భాలలో రాజ్యాధినేత స్థానం ఖాళీ అయితే ఉపదేశాధినేత ఎవరూ లేనప్పుడు దేశ ఉన్నత న్యాయస్థాన ప్రధాన న్యాయమూర్తి తాత్కాలిక రాజ్యాధినేతగా వ్యవహరిస్తాడు.

TSBIE